విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు..

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily






సంపుటి : 4 | సంచిక :120 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

# భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు



- టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోది
- మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం
- వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు
- వారణాసిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**అమరావతి**

నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు, అలాగే మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అందించిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'వారణాసి--వాద్నగర్ సేవా యాత్ర చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్?ను అనుసంధానిస్తూ నిర్వహించే ఈ యాత్రలో యువత, ప్రజాప్రతినిధులు, సేవా ప్రతినిధులు భాగస్వాములు పాల్గొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా శ్రీ కాశీ విశ్వనాథుడిని దర్శించుకుని, అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్?లో సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం చేపట్టారు. వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్?నాథ్, కేంద్రమంత్రులు చిరాగ్ పాసవాన్, పంకజ్ చౌదరి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్?తో కలిసి సీఎం వివరాలు 2లో..


## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




# పేదలకు వైద్య భరోసా

- ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్
- పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- పేద, మధ్యతరగతి రోగులకు ప్రభుత్వాసుపత్రి ఆరోగ్య భరోసా
- కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు
- ఈ క్రమంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు



**అమరావతి**

ప్రాణం మీదికి వచ్చినప్పుడు ప్రాణం నిలబెట్టే వైద్యం అందితే అదే అసలైన వైద్య భరోసా. ఇదే లక్ష్యంతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అత్యాధునిక సదుపాయాలు, అత్యుత్తమ వైద్య సిబ్బందితో పేదల ప్రాణాలు నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. క్రిటికల్ కేర్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలు కాపాడేందుకు యత్నిస్తోంది. రాజమహేంద్రవరంలో విశాల వాతావరణంలో అధునాతన సాంకేతిక పరికరాలతో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వాసుపత్రిపై కథనం. విశాలమైన హాల్, వివరాలు 2లో..

# అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

## గడువు సమయానికి పోలవరాన్ని
# పూర్తి చేస్తాం

- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి
- పోలవరం పూర్తి చేస్తాం.. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం
- పోలవరం పూర్తయి ఉంటే, ఎల్ నినోను ఎదుర్కొనే వాళ్లం
- నాడు వైసీపీ నేతలు ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో జాప్యం చేశారు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**పోలవరం**

పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామనే నమ్మకాన్ని సీఎం చంద్రబాబు ప్రజలకు కల్పించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. అప్పట్లో వాళ్లు పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొని ఇలాంటి క్లిష్ట సమయంలో వివరాలు 2లో..

## గణేశ్ నిమజ్జనాలు.. డీజే వాహనాలను
# అడ్డుకోవద్దు

- వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి
- అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్
- ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని హోంమంత్రి, డీజీపీని కోరిన మంత్రి
- నిమజ్జనం సందర్భంగా ఒక్క డీజే వాహనాన్ని కూడా సీజ్ చేయొద్దని పోలీసులకు సూచన



# కూటమి లోపాలే...వైసీపీకి వరాలా



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు పెద్ద సవాలుగా మారతాయని ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ అంచనా వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల పరిధిలో సీట్ల సర్దుబాటు ఒక ఎత్తయితే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వేలాది వార్డులు, పంచాయతీలు, జడ్పీటీసీ స్థానాల్లో స్థానిక నాయకుల ఆశలను సమన్వయం చేయడం అసాధ్యమని జగన్మోహన్ రెడ్డి భావించారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ మూడు పార్టీల నుంచి ఆశావహులు పోటీపడటం వల్ల కూటమిలో అంతర్గత కుమ్ములాటలు వచ్చి, తమకు రాజకీయంగా పెద్దపీట దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ ఆశించింది. అయితే, ఈ ప్రతిపక్ష వ్యూహాన్ని కూటమి అగ్రనాయకత్వం ముందే పసిగట్టి చురుగ్గా అడుగులు వేస్తోంది.గ్రామ స్థాయి నుంచి అసంతృప్తులు రేగకుండా కూటమి పెద్దలు పవర్ షేరింగ్, కో-ఆర్డినేషన్ సూత్రాన్ని అమల్లోకి తెచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన 80:15:5 ఫార్ములాను లేదా స్థానిక బలాబలాల ఆధారంగా సీట్ల పెంపకాన్ని స్పష్టమైన రూట్ మ్యాప్‌తో పరిష్కరించాలని నిర్ణయించారు. పంచాయతీ లేదా వార్డు స్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే అక్కడ ఆ పార్టీ అభ్యర్థికి మిగిలిన రెండు పార్టీలు మద్దతు తెలిపేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్ఠానం నిరంతరం సమాచార మార్పిడి చేసుకుంటూ, క్షేత్రస్థాయి సమన్వయం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.వైఎస్ఆర్‌సీపీ వ్యూహం వెనుక మరో బలమైన కారణం ఉంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీలో టికెట్లు దక్కని ఆశావహులు తిరుగుబాటు చేయడం సహజం. ఈసారి కూటమిలో మూడు పార్టీలు ఉన్నందున ఆ తిరుగుబాటు ముమ్మరమై, ఓట్లు చీలిపోయి తమకు కలిసివస్తుందని జగన్ వర్గం భావించింది. కానీ, కూటమి నాయకత్వం తిరుగుబాటు అభ్యర్థులకు నామినేటెడ్ పదవులు, సొసైటీ బోర్డులు, స్థానిక కమిటీలలో అవకాశాలు కల్పిస్తామని ముందస్తు భరోసా ఇస్తోంది. దీంతో టికెట్ దక్కని నాయకులు కూడా పార్టీ గీత దాటకుండా సర్దుకుపోయేలా కార్యాచరణ సిద్ధమైంది. వైఎస్ఆర్‌సీపీ ఇప్పటివరకు వైఫల్యాలను ఎండగడుతూ కూటమిపై వ్యతిరేకత పెరిగిందని ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీకి గట్టి అభ్యర్థులను నిలబెట్టడమే పెద్ద సవాలుగా మారింది. 2024 ఎన్నికల ఓటమి తర్వాత గ్రామ స్థాయిలో క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఈ బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి కూటమిలో చీలికలు వస్తాయని జగన్ ఆశించినా, కూటమి నాయకత్వం మాత్రం ఒకే వేదికపైకి వచ్చి ఐక్యతా రాగం వినిపిస్తోంది. స్థానిక పోరులో కూడా ఏకీకృత ప్రచారం నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్ తయారు చేసేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కూలిపోతుందన్న ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఆశలపై కూటమి పెద్దలు పక్కా వ్యూహంతో నీళ్లు చల్లారు. క్షేత్రస్థాయి సమీకరణాలను ముందే బేరీజు వేసుకుంటూ, ఆశావహులను బుజ్జగిస్తూ, పవర్ షేరింగ్ నెరవేరుస్తూ ముందుకు సాగుతుండటంతో వైఎస్ఆర్‌సీపీ ఆశించిన కూటమి కుమ్ములాటల అడ్వాంటేజ్ దక్కేలా కనిపించడం లేదు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి తమ పొత్తు బంధం కేవలం ఎన్నికలకే పరిమితం కాదని నిరూపించడానికి కూటమి పక్షాలు సిద్ధమవుతున్నాయి.

# సింహపురి వైసీపీ నేతల కొత్త రాజకీయం



**నెల్లూరు :** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేతలు రోజుకొకరు చొప్పున ప్రెస్‌మీట్లు పెట్టి అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో, నిధుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయంటూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే, చేతిలో నిజంగా ఒక్క కాగితమైనా ఉంటే సాక్షి టీవీ మొదలుకుని సోషల్ మీడియా వరకు భూతద్దంలో పెట్టి రోజుకు వందల వార్తలు, రీల్స్‌తో హోరెత్తించే వైసీపీ ప్రచార యంత్రాంగం.. ఆధారాలు ఉన్నాయని సొల్లు చెబుతూంటే.. ఎవరూ నమ్మడం లేదు.సాధారణంగా ఏ రాజకీయ నేతపైనైనా అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజల్లో కొంతైనా చర్చ జరుగుతుంది. కానీ, మంత్రి నారాయణ విషయానికి వస్తే నెల్లూరు ప్రజల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఈ ఆరోపణలను విశ్వసించే పరిస్థితి లేదు. నారాయణ విద్యాసంస్థల ద్వారా వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని స్వయంగా నిర్మించిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చి చిల్లర అవినీతికి పాల్పడతారంటే నెల్లూరు నగర ఓటర్లు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు. ఆపదలో ఉన్నవారికి విద్య, వైద్యం, వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించే దాతృత్వ స్వభావం ఆయనదని, ప్రజలకు ఎప్పుడూ ఇచ్చే చేతే తప్ప ఆశించే మనస్తత్వం కాదని నగరంలో బలంగా ఒక ముద్ర ఉంది. అటువంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతపై బురదజల్లితే అది తిరిగి ఎదురుదెబ్బే కొడుతుందన్న ప్రాథమిక స్పృహ వైసీపీ నాయకత్వానికి కొరవడింది.ఈ ఆరోపణల వెనుక అసలు ఎజెండా రాబోయే నెల్లూరు నగర పాలక సంస్థ సహా జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలేనని స్పష్టమవుతోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని స్థానాలను కోల్పోయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ.. కేడర్‌లో స్థైర్యం నింపేందుకు, ఉనికిని చాటుకునేందుకు నారాయణపై టార్గెట్ ఫిక్స్ చేసుకుంది. నగర ఓటర్లలో నారాయణకు ఉన్న పట్టును, అభివృద్ధి రూపకర్తగా ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీయకపోతే కార్పొరేషన్ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయం వైసీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఎటువంటి పూర్వాపరాలు, పత్రాలు లేకుండా కేవలం మీడియా ముఖంగా మైకులు పట్టుకుని బురదజల్లే సరికొత్త రాజకీయ డ్రామాకు తెరతీశారు.విచిత్రమేమిటంటే.. నారాయణపై అవినీతి మరకలు అద్దాలని చూస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి నాయకుల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటన్నది నెల్లూరు జిల్లా ప్రజలకు తెలియనిది కాదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోర్టు ఫైళ్ల మాయం కేసు నుంచి అక్రమ మైనింగ్, ఇసుక దందాలు, సెటిల్‌మెంట్ల వరకు కాకాణిపై వచ్చిన ఆరోపణలు నెల్లూరు చరిత్రలోనే తీవ్రమైనవిగా నిలిచాయి. మరోవైపు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహార శైలి, పెత్తనం గురించి స్థానికంగా కథలు కథలుగా చెప్పుకుంటారు. తమ పాలనలో వేల కోట్ల దోపిడీకి తెరతీసి, ప్రజాధనాన్ని స్వాహా చేశారని విమర్శలు ఎదుర్కొంటున్న ఈ నేతలు.. నేడు నారాయణ నీతి గురించి లెక్చర్లు ఇస్తుండటాన్ని చూసి నెల్లూరు పౌర సమాజం విస్మయం చెందుతోంది.నిరాధార ఆరోపణలతో ప్రత్యర్థులను అప్రతిష్టపాలు చేయాలనే వ్యూహం కొన్నిసార్లు పనిచేయవచ్చు కానీ, ప్రజల్లో నమ్మకం ఉన్న వ్యక్తిపై గుడ్డిగా దాడికి దిగితే అది సెల్ఫ్ గోలే. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ నారాయణపై విషం చిమ్మే ప్రయత్నం చేయడం ద్వారా వైసీపీ తన మిగిలిన పరువును కూడా పోగొట్టుకుంటోంది.

# జలాధివాసమైన 5 వారాలకే 'సంగమేశ్వర' శిఖర దర్శనం



**కర్నూలు :** సంగమేశ్వరాలయ శిఖరం బయటపడటంతో.. ఆలయ పూజారులు జెండా కట్టి పూజలు చేశారు. ఆగస్టు 6వ తేదీ సంగమేశ్వరాలయం జలాధివాసమైంది. అయితే, నెల రోజుల తర్వాత ఆలయ శిఖరం దర్శనమిచ్చింది. ఇరవై మూడేళ్ల కాలంలో ఈసారి తక్కువగా ఐదు వారాల వ్యవధిలోనే శిఖరం కనిపించడం గమనార్హం. శ్రీశైలం జలాశయ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 864 అడుగులకు చేరింది. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను నల్లమల సాగర్ జలాశయానికి తరలించడంతో సంగమేశ్వర ఆలయం జలాధివాసం నుంచి బయటకు వచ్చింది.కృష్ణా నదికి వరద నీరు చేరినప్పుడు పూర్తిగా జలాధివాసమయ్యే నంద్యాల జిల్లాలోని సంగమేశ్వరాలయం.. మళ్లీ వేసవిలోనే బయటకు వస్తుంది. కానీ, ఈ ఏడాది జలాధివాసమైన కొద్ది రోజుల్లోనే దర్శనమివ్వనుంది. ఆగస్టు 6వ తేదీ సంగమేశ్వరాలయం జలాధివాసమైన సంగతి తెలిసిందే. అయితే, నెల రోజుల తర్వాత ఆలయ శిఖరం దర్శనమిచ్చింది. ఎగువ నుంచి ప్రవాహాలు లేకపోవడం, శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల కారణంగా ఆలయ శిఖరం దర్శనమిచ్చినట్లు ఆలయ పురోహితులు చెబుతున్నారుసంగమేశ్వరాలయ శిఖరం బయటపడటంతో.. ఆలయ పూజారులు జెండా కట్టి పూజలు చేశారు. జలాధివాసం అయ్యాక సాధారణంగా ఐదారు నెలలకు, అంటే వేసవి ప్రారంభంలోనే గానీ ఆలయ శిఖరం కనిపించదు. కానీ ఇప్పుడు నెల రోజుల్లోనే మళ్లీ ఆలయ శిఖరం దర్శనమిచ్చిందని పూజారులు చెబుతున్నారు. ఇరవై మూడేళ్ల కాలంలో ఈసారి తక్కువగా ఐదు వారాల వ్యవధిలోనే శిఖరం కనిపించడం గమనార్హం.శ్రీశైలం జలాశయ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 864 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 120 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ ఏడాది జలాశయం పూర్తిగా నిండకపోవడం, తెలంగాణ వైపు విద్యుదుత్పత్తి చేయడం, ఏపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను నల్లమల సాగర్ జలాశయానికి తరలిస్తుండటంతో సంగమేశ్వర ఆలయం జలాధివాసం నుంచి బయటకు వచ్చింది.ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు లేనప్పటికీ ఎగువన కురిసిన భారీ వర్షాలకు కృష్ణా నదికి వరదలు రావడంతో ఆ నీరు శ్రీశైలం జలాశయానికి చేరింది. దాంతో శ్రీశైలం జలాశయం నీటితో కళకళలాడింది. ఫలితంగా సంగమేశ్వర ఆలయం పూర్తిగా జలాధివాసం అయింది. జలాధివాసం సందర్భంగా పురోహితులు, ఆలయ అర్చకులు గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో చీర, సారె సమర్పించారు. అయితే, తిరిగి ఇప్పుడు శిఖర దర్శనం కావడంతో జెండా కట్టారు.గతేడాది జూన్ 15వ తేదీన సంగమేశ్వరస్వామి గర్భాలయంలోకి నీరు ప్రవేశించగా.. ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన నీరు చేరింది. గతేడాది జూన్ 15న స్వామివారు జలాధివాసం కాగా.. మార్చిలో నీరు తగ్గి ఆలయం బయటపడింది. ఈ ఏడాది ఆగస్టు మొదటి వారంలో ఆలయం జలాధివాసం కాగా.. కేవలం ఐదు వారాల్లోనే ఆలయ శిఖరం కనిపించడం గమనార్హం.మార్చి నెలలో కనిపించాల్సిన సంగమేశ్వర ఆలయ శిఖరం.. వర్షాకాలం పూర్తి కాకముందే కనిపించడం ఎల్‌నినో తీవ్రతకు అద్దం పడుతోంది. ఇప్పుడే పరిస్థితి ఎలా ఉంటే వేసవిలో పరిస్థితి ఏంటి? ఎల్‌నినో తీవ్రమై వచ్చే వర్షాకాలంలో సరిగా వర్షాలు కురవకపోతే ఎలా ఉంటుందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. జలాధివాసమైన ఐదు వారాలకే సంగమేశ్వర శిఖరం తిరిగి కనిపించడం శివయ్య భక్తులకు ఆనందం కలిగించే విషయమే అయినప్పటికీ.. భవిష్యత్తు సమస్యలకు ఇది ఓ సంకేతం కావచ్చనే భావనా వ్యక్తమవుతోంది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు శ్రీశైలం జలాల వినియోగం విషయంలో క్రమశిక్షణతో వ్యవహరించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పకపోవచ్చు

## గడువు సమయానికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా 400 టీఎంసీలు నీటిని వినియోగించుకుని, రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలు తీర్చుకోగలిగే వాళ్ళం అని అన్నారు. ప్రస్తుతం ఈసీఆర్ఎఫ్ డ్యామ్ కు సంబంధించి గ్యాప్--1 నిర్మాణ పనులు 49 శాతం, గ్యాప్--2 పనులు 43 శాతం పూర్తి చేశాం. రైట్ కనెక్టివిటీస్ పనులు ఈ నెలాఖరు నాటికి, లెఫ్ట్ కనెక్టివిటీస్ పనులు నవంబర్ నాటికి పూర్తి కానున్నాయి. ఈసిఆర్ఎఫ్ డ్యామ్ పనులు 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యం పెట్టారు. రూ.536 కోట్లతో చేపట్టిన కుడి,ఎడమ గట్ల అనుసంధాన పనులు జరుగుతున్నాయి. 2024 జూన్ తరువాత 10,491 ఎకరాల భూసేకరణ చేసి, నిర్వాసితులకు 2,250 కోట్ల పరిహారాన్ని అందించాం. గత 5 ఏళ్ళ పాలనలో ఒక్క ఎకరం భూమి సేకరించలేదు, నిర్వాసితులకు ఒక్కరూపాయి పరిహారం అందించలేదు. కేంద్రం ఇచ్చిన 3850 కోట్ల రియంబర్స్‌మెంట్ నిధులను సైతం ప్రాజెక్టుకు గానీ, నిర్వాసితులకు గానీ ఖర్చుచేయకుండా దారిమళ్ళించారు. కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పినట్లే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువలను పూర్తి చేసి నీళ్లు విడుదల చేసి దశాబ్దాల కల నెరవేర్చాం. రానున్న 3 ఏళ్లలో 35 వేల కోట్లు ఖర్చు చేసి 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలని చంద్రబాబు లక్ష్యం పెట్టారు. వచ్చే 3 ఏళ్ళు ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగలను తీసుకొస్తాం అని మంత్రి వెల్లడించారు.

## పేదలకు వైద్య భరోసా.

-మొదటిపేజీ తరువాయి

సౌకర్యవంతమైన బెడ్లు, ప్రతి బెడ్డు వద్ద అత్యాధునిక పరికరాలు, ప్రాణవాయువు అందించే పైపులు, సెంట్రల్ ఏసీ సదుపాయం. వీటిని చూస్తే ఇదేదో ఖరీదైన ప్రైవేటు ఆసుపత్రి అనుకుంటే పొరపాటే. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు ఇవి. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్‌లోని దృశ్యాలివి. పీఎం-ఆ్యదీం×వీ పథకంలో భాగంగా అధునాతన హంగులతో నిర్మించిన ఈ భవనాన్ని ఇటీవల కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

**నిరంతర పర్యవేక్షణతో చికిత్స**

తూర్పుగోదావరి సహా పరిసర జిల్లాల్లోని పేదలకు వైద్యం పరంగా కొండంత భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అధునాతన భవనాన్ని అందుబాటులోకి తెచ్చింది. తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి దూరప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండదు. రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలోని క్రిటికల్ కేర్ బ్లాక్‌లోనే ఐసీయూ ద్వారా వైద్యం అందించే సదుపాయం కలిగింది. గుండె, ఊపిరితిత్తులు, మెదడు వంటి కీలక అవయవాలకు సంబంధించి తీవ్రసమస్యలతో వచ్చే రోగులకు నిరంతర పర్యవేక్షణతో చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రతి పదిమందికి ఓ డ్యూటీ డాక్టర్: ఆస్పత్రి ప్రాంగణమంతా అడుగడుగునా అత్యాధునిక నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రోగుల బంధువులు కూర్చునేందుకు విశాలమైన కారిడార్లు, పేషెంట్ల కోసం లిఫ్టులు ఏర్పాటు చేశారు. అవసరాన్ని బట్టి ఒక్కో బెడ్ లేదా రెండు బెడ్లకు కలిపి ఒక నర్సును నియమిస్తున్నారు. ప్రతి పది మంది రోగులకు ఓ డ్యూటీ డాక్టర్ ఉంటారు.

**బెడ్ల సంఖ్యను పెంచేలా చర్యలు**

గతంలో రోజుకు 250 ఓపీ ఉండగా సౌకర్యాలు కల్పించాక రోజుకు 2 వేలకు పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. గతంలో అత్యవసర, తీవ్రమైన అనారోగ్య పరిస్థితి వస్తే విజయవాడ లేదా హైదరాబాద్ తరలించాల్సి వచ్చేది. ఈ ఆసుపత్రి కారణంగా వేల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ చెబుతున్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల దృష్ట్యా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిని మరింత ఆధునీకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో బెడ్ల సంఖ్యను పెంచేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య సదుపాయాలను, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందినీ నియమించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

## భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ఆలయంలో పూజలు నిర్వహించారు.


25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు, "ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా మారబోతుంది. భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు. సానుకూల దృక్పథం ఉంటే ఉన్నతస్థానాలకు వెళ్లగలరు. దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్‌బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రధాని మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ప్రతి పేదవాడికి తాగునీరు అందించాలనేదే ప్రధాని లక్ష్యం. సుమారు 11 కోట్లమంది పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. మధ్యవర్తులు లేకుండా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నారు.

కొవిడ్ సంక్షోభంలోనూ ప్రధాని మోదీ మంచి పాలన అందించారు. కొవిడ్ సమయంలో 140 కోట్ల మందిని ప్రధాని మోదీ కాపాడారు. ప్రధాని మోదీ ఉచితంగా దేశ ప్రజలకు కొవిడ్ వ్యాక్సిన్లు వేశారు. ప్రపంచంలోని 101 దేశాలకు ప్రధాని మోదీ కొవిడ్ వ్యాక్సిన్లు పంపారు. గతంలో భారత్ ఆయుధాలను దిగుమతి చేసుకునేది, ప్రస్తుతం భారత్‌లోనే ఆయుధాల ఉత్పత్తి జరుగుతుంది. టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీనే. మహిళలే కేంద్రంగా దేశంలో అభివృద్ధి జరుగుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

"మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. బేటీ బచావో బేటీ పడావో, ఉజ్వల సహా తదితర పథకాల ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతోంది. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతోందో ప్రధాని చూపించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ సత్తాను ప్రధాని మోదీ ప్రపంచానికి చూపించారు. దేశంలో తీవ్రవాదం లేకుండా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారు. ప్రధాని మోదీ చర్యల వల్ల దేశంలో తీవ్రవాదం అంతమైంది. సుదీర్ఘకాలం నలిగిన అయోధ్య సమస్యను ప్రధాని పరిష్కరించారు. అయోధ్యలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తాం."

## గణేశ్ నిమజ్జనాలు: డీజే వాహనాలను అడ్డుకోవద్దు



ఆంధ్రప్రదేశ్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి డీజే వాహనాల అనుమతులపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉత్సవాల సందర్భంగా డీజే వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేయాలని ఆయన హోంమంత్రి అనిత, డీజీపీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని లోకేశ్ తెలిపారు. ప్రజల నుంచి ఈ విషయంపై తనకు అనేక సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకునే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డీజే వాహనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా క్లియరెన్సులు ఇవ్వాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఒక్క డీజే వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేయకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగను జరుపుకునే వాతావరణం కల్పించాలని ఆయన పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు.

# ఆశీర్వాద్ కా దియా కార్యక్రమంలో పాల్గొన్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ.

- ప్రధాని మోదీ 76 వ జన్మదిన వేడుకల్లో ఆశీర్వాద దీపం కలసి వెలిగించిన ఎమ్మెల్యే.
- మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి యార్లగడ్డ.
- దేశాన్ని శక్తివంత మైన భారత్ గా తీర్చిదిద్దుతున్నారు యార్లగడ్డ.







**విజయవాడ, పెన్ సత్తా, సెప్టెంబర్ 17:**భారత ప్రధాని నరేంద్ర మోదీ 76 వ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్--ఆశీర్వాద్ కా దియా కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం జక్కులనెక్కలం గ్రామంలో ఆశీర్వాద దీపాన్ని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూటమి నాయకులతో కలిసి వెలిగించారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేందుకు మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి పునాదిగా నిలిచాయని అన్నారు. దేశ ఆర్థిక దిశను మార్చిన ఆయన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రిగా పనిచేసిన పీవీ నరసింహారావు కు భారతరత్న ప్రదానం చేయడం మోదీ దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. ప్రస్తుతం భారత్ ప్రపంచ అగ్ర ఆర్థిక వ్యవస్థలతో పోటీపడే స్థాయికి చేరుకోవడంలో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో పాటు మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించాయని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చిగురుపాటి కుమారస్వామి తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ మోదీ ప్రజాపాలనలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి ఇంటి ముందు ఆశీర్వాద దీపం వెలిగించే కార్యక్రమాన్ని చేపట్టామని, దేశం మరింత అభివృద్ధి చెందాలని గ్రామీణ ప్రాంత రైతుల ఆశీస్సులు ప్రధానికి అందించడమే దీని ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది.

- మౌలిక వసతులు, సంక్షేమం, సాంకేతికతకు సమ ప్రాధాన్యత.
- పేదల జీవితాల్లో మార్పు, యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం పెమ్మసాని.
- 218 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ.
- ఉమెన్ ఎంట్రెప్రెనేర్స్ కి రూ 320 కోట్ల రుణాల పంపిణీ చేసిన పెమ్మసాని.











**గుంటూరు, పెన్ సత్తా, సెప్టెంబర్ 17**: ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో మౌలిక వసతులు, సంక్షేమం, సాంకేతికత, ఉపాధి రంగాల్లో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, గుంటూరు ప్రాంత ప్రజలు చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ
ప్రపంచ వేదిక పై భారతదేశ గౌరవాన్ని పెంచడంతో పాటు, పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, ప్రజలు స్వశక్తితో తమ కాళ్లపై నిలబడేలా అవకాశాలు కల్పించడంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.
దేశంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఎయిర్ పోర్టు లు, రైల్వే స్టేషన్లు, హైవేలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. గుంటూరు, మంగళగిరి, తెనాలి ప్రాంతాల్లో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువత, చిన్న వ్యాపారులు సహా వివిధ వర్గాలకు ప్రయోజనం కల్పించే కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఆయుష్మాన్ భారత్, పీఎం-కిసాన్, పీఎం సూర్య ఘర్, జల్ జీవన్ మిషన్, ముద్రా రుణాలు, పీఎం విశ్వకర్మ, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల ద్వారా ప్రజలకు వివిధ రకాలుగా సహాయం అందుతోందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా దేశవ్యాప్తంగా పేదలకు ఇళ్ల నిర్మాణానికి సహాయం అందుతోందని, ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్లను తీసుకురాగలిగామని చెప్పారు. సాంకేతికతను సంక్షేమ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే విధానం అమలవుతోందన్నారు. ఆధార్, డిజిటల్ టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. దేశ అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం కూడా ముఖ్యమని, దీర్ఘకాలిక విధానాలు, నిరంతర కృషి ద్వారా అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా. పెమ్మసాని, కార్యక్రమానికి హాజరై ప్రేమాభిమానాలు చూపిన గుంటూరు ప్రాంత ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళల మహిళా పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా 20,400 మంది మహిళలకుగానూ మొత్తం రూ.320 కోట్ల రుణాల పంపిణీకి సంబంధించిన జంబో చెక్కును కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అందజేశారు. అదే విధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గుంటూరు జిల్లాకు మంజూరైన 930 ఇళ్ల పట్టాల్లో భాగంగా గుంటూరు తూర్పు, పశ్చిమ అలాగే రూరల్ నియోజకవర్గాలలోని 218 కుటుంబాలకు ఇళ్ల పట్టాలను కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం సీహెచ్‌సీలో సేవా సంకల్ప అభియాన్' మెడికల్ క్యాంప్ కార్యక్రమం.













- సేవా సంకల్ప అభియాన్ మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే.
- పేదరికం లేని సమాజం, అవినీతి రహిత పారదర్శక పాలనే లక్ష్యం మంత్రి.
- మోదీ 76 వ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు.
- కేంద్ర సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం గా జరుగుతున్నాయి.
- సీహెచ్‌సీలో డయాలసిస్, ట్రామా సెంటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన మంత్రి కి ధన్యవాదాలు యార్లగడ్డ.
- 30 పడకల సీహెచ్‌సీని 50 పడకలకు అప్‌గ్రేడ్‌కు హామీ.
- సీహెచ్‌సీ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి ఎమ్మెల్యే యార్లగడ్డ.
- గన్నవరం అభివృద్ధే నా అజెండా ఎమ్మెల్యే యార్లగడ్డ.

**గన్నవరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 17:**పేదరికం లేని సమాజ నిర్మాణం, అవినీతి రహిత పారదర్శక పాలన అందించడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ 76 వ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించనున్న పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో నిర్వహించిన 'సేవా సంకల్ప అభియాన్' మెడికల్ క్యాంప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మంత్రి సత్య కుమార్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం, ప్రధానిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నరేంద్ర మోదీ కి రాష్ట్ర ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఉచిత ఆరోగ్య, రక్తదాన, అన్నదాన శిబిరాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు సన్మానాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'సేవా సేతు' ద్వారా పథకాల పై అవగాహన కలిగిస్తున్నామని, అక్టోబర్ 7 న గ్రామాల నుంచి జిల్లాల వరకు 'సేవా జ్యోతి' పేరుతో వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు వెల్లడించారు. కేంద్రం సహకారంతో విజయవాడ ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్ హైవేలు, భోగాపురం విమానాశ్రయం, అమరావతి ఎయిమ్స్, పోలవరం ప్రాజెక్టుల పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు. రాబోయే డిసెంబరు లేదా జనవరి నుంచి 'సంజీవని' పథకం అందుబాటు లోకి వస్తుందని ప్రకటించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గతంలో 'ఇండియానే ఇందిర, ఇందిరానే ఇండియా' అనే పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం 'నమో' అంటే నరేంద్ర మోదీ అనే పేరు ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి గుర్తింపుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజాస్వామ్యబద్ధంగా 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా సహకరిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సీహెచ్‌సీలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని, 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని తాను కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి ఆమోదం తెలిపారని చెప్పారు. ట్రామా సెంటర్, డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు కూడా ఆమోదం లభించిందని తెలిపారు. సీహెచ్‌సీ అభివృద్ధికి సుమారు రూ.4 కోట్ల సీఎస్ఆర్ నిధులు సమకూర్చి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన సమయంలో గన్నవరం సీహెచ్‌సీలో కనీస వసతులు కూడా సరిగా లేవని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన సమయంలో విద్యుత్ లేకపోవడం, జనరేటర్ సదుపాయం లేకపోవడం, తగిన పడకలు కూడా అందుబాటులో లేని పరిస్థితిని చూశానన్నారు. ప్రస్తుతం సీఎస్ఆర్ నిధులు, ప్రభుత్వ సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రానున్న రోజుల్లో సీహెచ్‌సీ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని చెప్పారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ఆసుపత్రిని మళ్లీ ప్రారంభించే కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను రావాలని కోరారు.
గన్నవరం నియోజకవర్గంలో గతంలో రక్తపరీక్షలు కూడా అందుబాటులో లేని పరిస్థితి ఉండగా, ప్రస్తుతం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సుమారు 1.80 లక్షల మందికి రక్తపరీక్షలు నిర్వహించారని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్సీ, బీసీ, ఓసీ కాలనీలతో పాటు అన్ని ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన పీహెచ్‌సీ, సీహెచ్‌సీ సిబ్బందిని అభినందించారు. డిసెంబరు లేదా జనవరి నుంచి సంజీవని పథకం ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారని, దాంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధిని నిరంతర అజెండాగా ముందుకు తీసుకెళ్తున్నామని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం దశ, దిశ మారనుందని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గూడుపమ్మ ఆలయ వృక్షాలే సర్పాలకు ఆవాసాలు

**అమ్మవారి రూపాలుగా పాముల సంచారం**

**ఒకే చెట్టుపై 3 రోజుల నుంచి దర్శనమిస్తున్న సర్పం**





**నక్కపల్లి,పెన్ సత్తా సెప్టెంబరు17:** నక్కపల్లి మండలం రేబాక పేరు చెప్పగానే ప్రసిద్ధి చెందిన గ్రామదేవత గూడు పమ్మతల్లి గురించే చెబుతారు. నక్కపల్లి మండలం మెరక గ్రామాల ప్రజలు ఆరాధ్యదేవతగా అమ్మవారిని కొలుస్తుంటారు. 300 ఏళ్ల కిందట వున్న చిన్న ఆలయాలన్ని అనేక విశేషాలతో ఐదేళ్ల పాటు పునర్నిర్మించి 2025 ఫిబ్రవరి 3న పునఃప్రారంభించారు. అప్పటి నుంచి ఈ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య విశేషంగా పెరుగుతోంది. ఆదివారం, మంగళవారం, గురువారాల్లో అనేక దూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి ఇక్కడ అమ్మవారిని దర్శించుకుని ఇక్కడే వంటలు చేసుకుని భోజనాలు చేస్తుంటారు. శుక్రవారం,ఇతర రోజుల్లో కూడా నిత్యం భక్తులు వస్తుంటారు. గూడుపమ్మతల్లి పేరు చెప్పగానే సర్ప సంచారం గురించే భక్తులు మాట్లాడుతుంటారు.సరిగ్గా 18 ఏ ళ్ల కిందట ఈ ఆలయం వద్ద వున్న ఒక షెడ్డులో కొన్ని రోజుల పాటు జంటపాములు భక్తులకు దర్శనమిచ్చేవి. ఎవరికీ ఎటువంటి హాని చేసేవి కాదు.
ఇదే భక్తుల నమ్మకం. ఆ తరువాత అడపా, దడపా ఆలయ పరిసరాల్లో సర్పాలు సంచరిస్తుంటాయి. చాలా మంది భక్తుల కంటపడినా అందరూ అమ్మవారి స్వరూపంగానే కొలుస్తారు. వాటికి ఎటువంటి హాని చేయరు.ఈ ఆలయం అనేక వృక్షజాతులు, ప్రకృతి రమణీయ దృశ్యాల మధ్య అలరారుతోంది. గత ఏడాది నుంచి అప్పుడప్పుడూ ఒక సర్పం సుమారు 20 అడుగుల ఎత్తయిన ఒక చెట్టు కొమ్మ తొర్రనే ఆవాసంగా చేసుకుంటోంది. అప్పుడప్పుడు ఈ సర్పం ఈ ఒక్క చెట్టుపైకే వచ్చి పోయేది. ఇటీవల 3రోజుల నుంచి ఈ చెట్టుపైకి వచ్చిన సర్పం కదలకుండా అక్కడే వుంది. మంగళవారం, బుధవారం, గురువారం మూడు రోజుల పాటు ఈ సర్పం చెట్టు కొమ్మపైనే (తొర్రలో) వుండిపోయింది. ఈ ఆలయ పరిసరాల్లో ఎప్పుడూ రెండు సర్పాలు సంచరిస్తుంటాయి. అయితే ఒకటి మాత్రమే భక్తులకు కనబడుతుందని, మరొకటి అదృశ్యరూపంలో కనబడకుండా వుంటుందని అమ్మవారి స్వరూపాలేనని ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు చెప్పారు.

## మోదీ 76 వ జన్మదిన సందర్భంగా 1000 దీపాలతో శుభాకాంక్షలు.



**అచ్యుతాపురం, పెన్ సత్తా, సెప్టెంబర్ 17:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ 76 వ జన్మదిన వేడుకలు అచ్యుతాపురం మండలంలో ఘనంగా జరిగాయి. అచ్యుతాపురం లోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో జరిగిన ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొరుపోలు చిన్నారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు, స్థానికులు 1000 దీపాలను వెలిగించి ప్రధాని మోదీ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో ఏళ్లు ప్రజా సేవలో కొనసాగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో రూ.3 కోట్ల అభివృద్ధి పనులు.

### సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత డా. పెమ్మసాని.

**గుంటూరు, పెన్ సత్తా, సెప్టెంబర్ 17:** గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా సమాంతరంగా ముందుకు తీసుకెళు తున్నామని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. పెదనందిపాడు మండలం లోని పరిటాలవారిపాలెం, ఉప్పలపాడు, జరుగులవారిపాలెం, నాగభైరవునిపాలెం గ్రామాల్లో డా. పెమ్మసాని చంద్రశేఖర్ పర్యటించి, వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో గురువారం పాల్గొన్నారు. నాలుగు గ్రామాల్లో సుమారు రూ.3 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు పలు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిటాలవారిపాలెం గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించి, ప్రధాన డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఉప్పలపాడు గ్రామంలో ఆర్అండ్బీ రోడ్డును ప్రారంభించామని చెప్పారు.

జరుగులవారిపాలెం గ్రామంలో గ్రామ చెరువు, సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని, నాగభైరవునిపాలెంలో రోడ్‌షోలో పాల్గొని నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు బహిరంగ సభలో పాల్గొన్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎన్నో ఏళ్లుగా కోరుతున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, పంచాయతీ భవనాలు, చెరువుల అభివృద్ధి వంటి మౌలిక వసతుల పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రతి రెండు మూడు వారాలకు ఒకసారి గ్రామాల్లో రూ.3 - 4 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.

మూడు ప్రధాన గ్రామాల్లో ఒక్కో గ్రామానికి సుమారు రూ.50 లక్షల చొప్పున చెరువులను ఆధునీకరించి కమ్యూనిటీ ప్రదేశాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. పిల్లలు, పెద్దలు అందరూ వినియోగించుకునేలా ఈ ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 30 - 40 ఏళు ల్గా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న గుంటూరు ఛానల్ భూ సేకరణలో దాదాపు 90 శాతం పూర్తయిందని, పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో సుమారు రూ.100 కోట్లతో ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

గ్రామాల్లో ప్రజల నుంచి ప్రధానంగా అదనపు పెన్షన్లు, ఇళ్ల కోసం విజ్ఞప్తులు వస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు తొలుత కేటాయించిన ఇళ్లకు అదనంగా మరో 2.25 లక్షల ఇళ్లు తీసుకురాగలిగామని, దీంతో రాష్ట్రానికి మొత్తం 3 లక్షల ఇళ్లు కేటాయించ బడ్డాయని చెప్పారు. ప్రత్తిపాడు, గుంటూరు పార్లమెంట్ పరిధికి సాధ్యమైనంత ఎక్కువ ఇళ్లు తీసుకురావడానికి కృషి చేశామని తెలిపారు. స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రాబోయే 10 - 15 రోజుల్లో ఇళ్ల మంజూరు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్థలం లేని అర్హులైన పేదలకు కూడా భూమిని సేకరించి ఇళ్ల స్థలాలు అందించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ఉందని, ఆ దిశగా కూడా త్వరలో చర్యలు ముందుకు సాగుతాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.












## ప్రతి నెల 1 వ తేదీన 'వెల్ఫేర్ డే' అధికారులంతా క్షేత్రస్థాయి లోనే ఉండాలి.






- అధికారులు నెలకు కనీసం 8 రోజులు క్షేత్రస్థాయి పరిశీలనలో ఉండాలి.
- డేటా నమోదులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.
- ఫైళ్ల పరిష్కారంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.
- ప్రతికూల వార్తా అంశాల పై ఐడపిఆర్ కు సమాచారం అందించాలని, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి.
- సాగు నీరు, తాగునీరు, పశుగ్రాసం పై అధికారులు దృష్టి సారించాలి.
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 17:** రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సర్వీసుల పై ప్రజల సంతృప్తిని (పాజిటివ్ పబ్లిక్ పరసెప్షన్ - పీపీపీ) మరింత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందని, ఇందులో భాగంగా ప్రతి నెల 1 వ తేదీని 'వెల్ఫేర్ డే'గా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ప్రతి నెల 1 వ తేదీన జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రతి ఒక్కరూ విధిగా ఫీల్డ్‌లోనే ఉండాలని ఆదేశించారు. ఈ నెల 10, 11 తేదీలలో అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సదరు అంశాల పై అధికారులతో చర్చించి, దిశా నిర్దేశం చేసేందుకు గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తేదీన ఉదయం పింఛన్ల పంపిణీ అనంతరం అధికారులు తమ పరిధి లోని గ్రామాలకు వెళ్లి పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ/వార్డు సచివాలయాలు, జల జీవన్ మిషన్, పంచాయతీ రాజ్ రహదారి పనులు, అన్న క్యాంటీన్లను ప్రత్యక్షంగా తనిఖీలు చేయాలన్నారు. ప్రభుత్వ సేవలు, శాఖల పనితీరు పై ప్రజాభిప్రాయాన్ని ప్రతి నెల కనీసం 5% పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రస్తుతం 80% అభిప్రాయం ఉన్న శాఖలు వచ్చే నెల నాటికి దానిని 85%కి తీసుకెళ్లాలని, హెల్త్, విద్యుత్, రోడ్లు, ట్రాన్స్‌పోర్ట్, రెవెన్యూ, అన్న క్యాంటీన్లు, తాగునీరు, మైనింగ్ తదితర శాఖలు ప్రజలలో తమ పనితీరు పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచుకునేలా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందేలా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర జిఎస్‌డీపీ, ఇతర ముఖ్య మైన ఆర్థిక గణాంకాల లెక్కింపునకు బేస్ ఇయర్‌ను 2022-23 గా సవరించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆర్థిక నివేదికల రూపకల్పనలో కీలక మార్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో, విభాగాల వారీగా డేటా సేకరణ, నమోదు ప్రక్రియపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి నెలా 5 వ తేదీ కల్లా అన్ని శాఖల అధికారులు తమ పరిధి లోని సమాచారాన్ని, కేపీఐ డేటాను పోర్టల్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని, ఈ డేటా ఆధారంగా ప్రతి నెలా 9 వ తేదీన జిల్లా ఆర్థిక నివేదిక విడుదలవుతుందని కలెక్టర్ తెలిపారు. డేటా నమోదులో తప్పులు చేసినా, ఆలస్యం చేసినా అది నివేదికల్లో స్పష్టంగా రికార్డవుతుంది కాబట్టి ప్రతీ అధికారి సరైన సమాచారాన్ని మాత్రమే నమోదు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీలో నిర్లక్ష్యం వహించే అధికారుల పై కఠిన చర్యలు ఉంటాయని, ప్రతీ నెల 5 వ తేదీ నాటికి ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల్లో ఫైళ్ల పరిష్కారం, ప్రజల ఫిర్యాదుల (పిజిఆర్ఎస్) విచారణలో కొందరు జిల్లా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇ-ఆఫీస్ డేటాను ప్రస్తావిస్తూ అధికారుల పనితీరు పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇ-ఆఫీస్ డేటా ప్రకారం కొందరు అధికారులు ఒక ఫైలును పరిష్కరించడానికి చాలా రోజుల వరకు సమయం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే ఫిర్యాదులను అధికారులు తీవ్రంగా పరిగణించడం లేదని, ఒకరిద్దరు చేసే నిర్లక్ష్యం వల్ల మొత్తం జిల్లా సగటు సమయం దెబ్బతింటోందని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధి లోకి వచ్చిన అర్జీని ఆ శాఖ అధికారులు నిర్దేశిత సమయంలోగా పరిష్కరించకపోతే, సదరు అధికారులకు వెంటనే 'షోకాజ్ నోటీసులు' జారీ చేస్తామని హెచ్చరించారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఈ మందకొడి పనితీరు పై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారని, ఇకపై ప్రతి జిల్లా అధికారి ఫైళ్ల పరిష్కార సమయాన్ని పెంచుకోవాలని స్పష్టం చేశారు. డీఆర్ఓ రోజా ఈ ఫైళ్ల స్థితిగతులను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా స్థాయిలో అధికారుల పనితీరు, శాఖాపర మైన అంశాల పై అవగాహన లేకపోవడం పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల పై వచ్చే ప్రతికూల, అసత్య ప్రచారాలను తక్షణమే ఖండించి ఐడపిఆర్ సమాచార పౌరసంబంధాల శాఖకు స్పష్టమైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులే ఐడపిఆర్ కి సరైన సమాచారాన్ని అందించి, ఆ నిజాలు ప్రజల్లోకి వెళ్లేలా ప్రచారం చేయాలన్నారు.

గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు ప్రభుత్వ పథకాలు, విధులపై కనీస అవగాహన ఉండకపోవడంపై నిరాశ వ్యక్తం చేశారు. అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి ఫీల్డ్ విజిట్‌లు చేయాలని, విషయాలు నేర్చుకోవాలని స్పష్టం చేశారు. మూతపడిన ఎంఎస్ఎంఈల పునరుద్ధరణ, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల రద్దుపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, జిఎస్‌టి వంటి కీలక ఆదాయ వనరుల శాఖల అధికారులు నిర్దేశించుకున్న రాబడి లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రికవరీలను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో పనిచేయకుండా మూతపడిన ఎంఎస్ఎంఈ పరిశ్రమల జాబితాను సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ, డిఆర్‌డిఎ, మెప్మా, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ కనెక్షన్లు, బిల్లుల చెల్లింపుల డేటా ఆధారంగా ఇవి క్రియాశీలకంగా ఉన్నాయో లేదో తెలుసుకోవాలని, ఫీల్డ్ విజిట్లు చేసి పరిశీలించాలని ఆదేశించారు. ఈ ఏడాది చివరినాటికి కనీసం 30% మూతపడిన ఎంఎస్ఎంఈలను తిరిగి పునరుద్ధరించాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. లే అవుట్లలో ఇళ్ల స్థలాలకు సంబంధించి అనర్హుల పై (ఇన్ ఎలిజిబుల్ ) పెండింగ్‌లో ఉన్న విచారణలను తక్షణమే పూర్తి చేయాలని డిఆర్‌వో ను ఆదేశించారు. విచారణ పూర్తయ్యాక, అనర్హులకు ఇచ్చిన నోటీసుల ప్రకారం వారి పేరుమీద ఉన్న పాత రిజిస్ట్రేషన్ డీడ్లను రద్దు చేయాలని, ఆ స్థలాలను కొత్తగా అర్హులైన వారికి కేటాయించాలని సూచించారు. దీని పై వచ్చే వారంలోగా కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలన్నారు. జి.ఓ.ఎంఎస్ 30 కింద ఉన్న క్రమబద్ధీకరణ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు. ఎల్నినో ప్రభావం పై చర్చించిన తర్వాత అదృష్టవశాత్తూ జిల్లాలో వర్షాలు పడుతున్నప్పటికీ, ఆ వర్షాల ప్రభావం పంటల సాగు విస్తీర్ణంలో తగినంతగా కనిపించడం లేదని కలెక్టర్ పేర్కొంటూ, రెవెన్యూ, వ్యవసాయం, పశుసంవర్ధక, తాగునీటి సరఫరా శాఖల అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పశువులకు, ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో పురోగతి ఆశాజనకంగా లేదన్నారు. గ్రామాల వారీగా పశువుల నీటి తొట్టెల లభ్యత, వాటిలో నీటిని నింపే వ్యవస్థ ఉందో లేదో తనిఖీ చేయాలని పశుసంవర్ధక శాఖను ఆదేశించారు. పశుగ్రాసం మరియు పొడి గ్రాసం సరఫరాపై తక్షణమే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పంటల సాగు విస్తీర్ణం పెంపు పై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతీ ఎకరాకూ ఇన్సూరెన్స్ కవరేజ్ అందుతోందో లేదో పరిశీలించాలన్నారు. ప్యాడీ (వరి) నారుముళ్లు, ఊడ్పులు లేదా డ్రై సోయింగ్ (పొడి సాగు) ఏది వీలైతే అది చేపట్టి, ఖాళీగా ఉన్న ప్రతి భూమిని సాగులోకి తీసుకురావాలని వ్యవసాయ, హార్టికల్చర్ శాఖ అధికారులకు తేల్చి చెప్పారు. జిల్లా లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు తగినంత పరిమాణంలో సురక్షిత తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా అత్యంత సున్నిత మైన అంశమని, ఇందులో ఏ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదని కఠినంగా హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 50 లక్షల మేర నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ నీటి రవాణా అవసరం లేకుండానే తాగునీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. యలమంచిలి, నర్సీపట్నం, అనకాపల్లి పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు సరిపడా తాగునీటి సరఫరాను యంత్రాంగం ఖచ్చితంగా నిర్ధారించాలని ఆదేశించారు. నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి సాకులు చెప్పడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. జలధార పథకం కింద ప్రతిపాదించిన పనులన్నింటినీ కవర్ చేయాలని, ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న స్వల్ప వర్షాల నీరు వృథా కాకుండా, ఆ నీటిని ఫామ్ పాండ్స్ (రైతు కుంటలు/సాగు నీటి కుంటలు) లోకి మళ్లించి నింపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ఫీల్డ్ విజిట్స్‌కు వెళ్లాలని, నెలకు కనీసం 8 రోజులు క్షేత్రస్థాయి పరిశీలనలో ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ర్యాంకింగ్‌ను మెరుగుపరచడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా ర్యాంకింగ్ దిగువన ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, జిల్లాను ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. రాబోయే కలెక్టర్ల సమావేశం నాటికి అన్ని విభాగాల పనితీరు మెరుగుపడాలని అధికారులకు ఆదేశించారు.

# నూకాంబికను దర్శించుకున్న ఎంపీ







**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 17:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం రైల్వే బోర్డు చైర్మన్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ 108 కొబ్బరికాయలను అమ్మవారికి సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, టిడిపి మన్యం జిల్లా ఇన్చార్జ్ దాడి రత్నాకర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వర రావు, బిజెపి నాయకులు ఆడారి ఆనంద్ కుమార్, బాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవి కుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కోటమి నాయకులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి కార్యశాలలతో హరిత హిత జీవన విధానం.






- విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచాలి.
- పశుపక్ష్యాదులు మండు వేసవికి బలికాకుండా కాపాడాలి.
- తాటి తోపులు పెంచడం ఆనందదాయకం.
- ఎన్ ప్రేమ కుమార్ జిల్లా విద్యాశాఖాధికారి.

**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 17:** ప్రకృతి కార్యశాలలతో హరిత హిత జీవన విధానం అలవరుచు కోవచ్చు అని విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ ప్రేమ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం విశాఖపట్నం జిల్లా గోపాలపట్నం బాలురు ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా ఉపాధ్యాయుల ప్రకృతి కార్యశాలలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా ప్రతి విద్యార్థికీ విభిన్న కృత్యాలు ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం అవసరం అని వివరించారు. శీతోష్ణస్థితి వేడెక్కుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ప్రతి విద్యా సంస్థనూ మొక్కలతో ఒక వనంలా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచాలి అని కోరారు. అంతే కాక విత్తనాల బంతులు తయారు చేయడం మీద శిక్షణ ఇచ్చారు. ఎల్ నినో, సూపర్ ఎల్ నినో లో నేపథ్యంలో పశుపక్ష్యాదులు బలికాకుండా కాపాడాలి అని కోరారు. ఇందుకు గాను చిరు ధాన్యాల విత్తనాలు విభిన్న కాళీ ప్రదేశాలలో చల్లి అవి మొలిచి పంటలు పండించి పశుపక్ష్యాదులకు ఆహారంగా ఉపయోగపడే లా కృషి చేయాలని కోరారు. అంతే కాక చిరు ధాన్యాల విత్తనాలు తీసుకుని వచ్చి గ్రీన్ టీచర్స్ చేత చల్లించారు. తాటి తోపులు పెంచడం అవసరం అని వివరించారు. అలాగే తాటి పళ్ళు ఉపాధ్యాయులకు అందజేసి నాటించారు. తీరం వెంబడి, గ్రామాల్లోని చెరువులు, నదీ తీరం వెంబడి తాటి పళ్ళు నాటించడం ఆవసరం అని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినియోగించని వస్త్రాలతో సంచులు తయారు చేయడం, పేపర్ కవర్లు, బ్యాగ్ లు తయారు చేయడం వంటి పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ ఎం సోమేశ్వర రావు, మండలం విద్యాశాఖాధికారి వై వేణుగోపాల రావు, ఎన్ జి సి జిల్లా సమన్వయకర్త విశ్వేశ్వర రావు, పలువురు హరిత ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడారు.

# ధర్మవరం 37వ వార్డులో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

- మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..అనంతరం వినాయక నిమజ్జనం
- తొలిసారిగా వినాయకుడి లడ్డూకు వేలం పాట..రూ.41 వేలకు దక్కించుకున్న టీడీపీ నాయకుడు అమర
- రూ.41 వేలతో లడ్డూ దక్కించుకున్న అమరకు పూలమాల వేసి ఘనంగా సత్కరించిన టీడీపీ నాయకులు కొత్తపేట అది
- ఉత్సాహంగా వినాయక నిమజ్జన వేడుకలు..పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు,యువత, వార్డు ప్రజలు



**ధర్మవరం,సెప్టెంబర్ 17 (పెన్ సత్తా)** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని 37వ వార్డులో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.వార్డు ప్రజలు వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న అనంతరం గురువారం వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.

ఈ సందర్భంగా వినాయకుని వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లడ్డూను తొలిసారిగా వేలం పాట నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన ఈ వేలం పాటలో ధర్మవరం పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు అమర్ రూ.41 వేల ధరకు లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలంలో రూ.41 వేలకు దక్కించుకున్న అమరను టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కొత్తపేట ఆది అమర్ కు పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను నాయకులు అభినందించారు.

మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు, యువత,వార్డు ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. నిమజ్జన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట అది,అమర్,కాటా రమణ,గోపాల్, అశోక్,సాయి,బిల్లే రామకృష్ణ,శివ,భాస్కర్,ఓబుళపతి,నూర్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ బర్త్ డే వేడుకలు

- మోదీ వల్లే ఆయుర్వేదానికి పూర్వ వైభవం
- వేంపాడులో అవగాహనా ర్యాలీ, ఉచిత వైద్య శిబిరరం
- టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్





**నక్కపల్లి, పెన్ సత్తా సెప్టెంబరు 17 :** నక్కపల్లి మండలం వేంపాడు లో భారత ప్రధాని నరేంద్రమోదీ బర్త్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రధాని మోదీ దేశ వ్యాప్తంగా ఆయుర్వేద వైద్య సేవలను విస్తృతపరుస్తు, జీవం పోశారని, మళ్లీ ఆయుర్వేదానికి పూర్వ వైభవం వస్తోందని, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద వైద్యం వల్ల బహుళ ప్రయోజనాలున్నాయని టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ అన్నారు. వేంపాడులో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం వల్ల ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతాయని చెప్పారు. ముందుగా వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కె.రఘు, హైస్కూల్ గజిటెడ్ హెచ్ఎం యు.వరలక్ష్మి నేతృత్వంలో ఆయుర్వేద వైద్య సేవలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు వేంపాడు హైస్కూల్లో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు రోగనిరోధశక్తి నివారణకు అవసరమైన ఆయుర్వేద మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రధాని మోదీ బర్త్ డే వేడుకలు పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. పిల్లలకు బిస్కట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, కూటమి, నాయకులు కోసూరి శ్రీను, పి.రవిరాజు, అయినంపూడి అప్పలరాజు, కుంచెమధు. శివరామకృష్ణంరాజు, కె.కనకారావు, బుద్దాల నాగమణి, కొల్నాటి అప్పారావు, ఈగల వెంకటేశ్వరరావు, పల్లా రాంబాబు, శెట్టి సత్యనారాయణ, సీనియర్ ఫార్మసిస్ట్ భీశెట్టి రామకృష్ణ, యోగ టీచర్ డీ ఎన్ వీ సాయి, గర్లంకి శివ పాల్గొన్నారు.

## నక్కపల్లి జెడ్పీ హైస్కూల్ అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు

- సింథటిక్ వాకీ కోర్టు చుట్టూ చైన్ ఫెన్సింగ్
- ఫ్లడ్‌లైట్లు, కొత్త టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు
- కొప్పిశెట్టి వెంకటేష్

**నక్కపల్లి, పెన్ సత్తా సెప్టెంబర్ 17:** మండల కేంద్రం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి రూ.30 లక్షల నిధులు మంజూరైనట్లు పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం తెలిపారు. నక్కపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఇప్పటికే ఉన్న సింథటిక్ హాకీ కోర్టు చుట్టూ చైన్ ఫెన్సింగ్ ఏర్పాటు, ఫ్లడ్ లైట్లు, కొత్త టాయిలెట్ బ్లాక్ తదితర అదనపు సౌకర్యాల కల్పనకు ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులు, విద్యార్థులకు మెరుగైన వసతులు అందించాలనే ఉద్దేశంతో ప్రతిపాదించిన పనులకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు.హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక చొరవ, కృషి వల్లే నక్కపల్లి జెడ్పీ హైస్కూల్‌కు రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయని కొప్పిశెట్టి వెంకటేష్ మీడియాకు తెలిపారు.నియోజకవర్గంలోని విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చినదొడ్డుగల్లులో చెరువు అభివృద్ధికి రూ. 50లక్షలు మంజూరు

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కొప్పిశెట్టి వెంకటేష్



**నక్కపల్లి,పెన్ సత్తా, సెప్టెంబర్ 17:** నక్కపల్లి మండలం చినదొడ్డుగల్లులో రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న చెరువు అభివృద్ధి పనులకు పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు గురువారం శంకుస్థాపన చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఈ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు.

ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో మూడు చెరువులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. చెరువుల అభివృద్ధిలో భాగంగా వాటిని శుభ్రం చేయడంతో పాటు ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్, జిమ్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధిపై హోం మంత్రి అనిత ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ప్రగడ వీరబాబు, చిన్నదొడ్డుగొల్ల గ్రామ నాయకులు వెలగ శ్రీను, వెలగ సుధాకర్ ,నూకరాజు బీజేపీ నాయకులు గట్టు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# అటు కరవు, ఇటు వరదలు



ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల కారణంగా భూమిపై నీటి వ్యవస్థ (వాటర్ సైకిల్) తీవ్ర అస్తవ్యస్తంగా, అత్యంత ప్రమాదకరంగా మారుతోందని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) గురువారం హెచ్చరించింది. గ్లేసియర్లు (హిమానీనదాలు) వేగంగా కరిగిపోతుండటం, మరోవైపు భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో ఒకచోట భారీ వరదలు, మరోచోట కరవులు సంభవిస్తున్నాయని పేర్కొంది. రానున్న భయంకరమైన ఎల్‌నినో ప్రభావం ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయనుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా భవిష్యత్తులో ప్రజల జీవనోపాధి, ఆరోగ్యం, ఆహార భద్రత, ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రిపోర్టులో పేర్కొంది. ఈ క్రమంలోనే ప్రపంచం ముందు భారీ నీటి సంక్షోభం ముప్పు పొంచి ఉందని, ఇదంతా మానవాళి మనుగడకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నాయని హెచ్చరించింది. ఐదేళ్ల పాటు పరిశోధన చేసిన 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ వాటర్ రిసోర్సెస్' రిపోర్టులో డబ్ల్యూఎంఓ ఈ కీలక విషయాలు వెల్లడించింది.

**ఆసియా, ఆఫ్రికాపైనే అత్యధిక ప్రభావం**

గత ఐదేళ్లలో సంభవించిన నీటి సంబంధిత విపత్తుల్లో (వరదలు, కరవులు) సగానికిపైగా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోనే ఉన్నాయని డబ్ల్యూఎంఓ స్పష్టం చేసింది. ఈ రిపోర్ట్ ప్రకారం, నీటి విపత్తుల వల్ల సంభవించిన మరణాల్లో 80 శాతానికిపైగా ఈ రెండు ఖండాల్లోనే నమోదవడం గమనార్హం. కొన్ని చోట్ల ఒక విపత్తు నుంచి కోలుకోక ముందే మరో తీవ్ర ఘటన సంభవించిందని పేర్కొంది. డబ్ల్యూఎంఓ నివేదిక ప్రకారం, భూమిపై ఉన్నటువంటి అన్ని ప్రధాన గ్లేసియర్ ప్రాంతాలు మంచును కోల్పోతుండటం ఇది వరుసగా నాలుగో ఏడాది. 2023-25 మధ్య కాలంలో చూస్తే గ్లేసియర్లు ఏకంగా 1400 గిగాటన్నుల మంచును కోల్పోయాయి. ఈ నీరు ఎంత ఎక్కువ అంటే దీనితో సుమారు 56 కోట్ల ఒలింపిక్ పరిమాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్స్‌ను నింపొచ్చు. ఇంకా సమస్త మానవాళి ఏడాది పొడవునా ఉపయోగించే మంచినీటిలో సుమారు మూడోవంతుకు సమానం. 2025లో ప్రపంచవ్యాప్తంగా మూడింట రెండింతల బావుల్లో భూగర్భ జలాలు చారిత్రక సగటు కంటే కూడా దారుణంగా పడిపోయాయి. భూమిపై నీటి నిల్వల్లో భూగర్భ జలాల పాత్ర కీలకం. కానీ భారత్, ఐరోపా, అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియాలోని పలు ప్రాంతాల్లో ఈ భూగర్భ జలాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. 2022-25 మధ్య కాలంలో ఈ ప్రాంతాల్లో తరచుగా భూగర్భ జలాల లోటు నమోదైంది.

ఇంకా 2025 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా నదుల్లో నీటి ప్రవాహం గణనీయంగా తగ్గిపోయింది. అంటే నదుల్లో నీటి మట్టాలు కూడా వేగంగా పడిపోతున్నాయని, గత 35 ఏళ్లలో చూస్తే అత్యల్ప నీటి ప్రవాహం నమోదైన సంవత్సరాల్లో ఇదొకటిగా నిలిచిందని ఔమీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అమెజాన్, జాంబేజీ, నైలు వంటి ప్రధాన నదీ పరివాహక ప్రాంతాల్లోనూ నీటి ప్రవాహాలు పెద్ద మొత్తంలో పడిపోవడం మరింత ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

**ప్రపంచ దేశాలు సహకరించుకుంటేనే సమస్యకు పరిష్కారం!**

డబ్ల్యూఎంఓ సెక్రటరీ జనరల్ సెలెస్టే సాలో మాట్లాడుతూ, 'గ్లేసియర్లు, భూగర్భ జలాలు భూమికి ఒక బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వంటివి. ఇవి కరవు కాలంలో భూమిని కాపాడే రక్షణ కవచంగా (బఫర్) పనిచేస్తాయి. సాధారణంగా దశాబ్దాల వరకు ఇవి నీటిని నిల్వ చేసుకుంటాయి. కానీ ఇటీవల పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. మనం ఆ సేవింగ్స్ ఖాతాను నిరంతరం వాడేస్తూ ఖాళీ చేస్తున్నాం. 2014-16 నుంచి ప్రపంచవ్యాప్తంగా నీటి నిల్వలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. వరుసగా నాలుగో సంవత్సరం కూడా భూమిపై ఉన్న ప్రతి ప్రధాన హిమానీనద ప్రాంతం తీవ్రంగా మంచును కోల్పోయింది. ప్రపంచవ్యాప్తంగా 2025లో మూడింట రెండొంతుల బావుల్లో భూగర్భ జలాలు సాధారణం కంటే దిగువ స్థాయికి పడిపోయాయి' అని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎల్ నినో రానున్న రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో వరదల్ని, మరికొన్ని ప్రాంతాల్లో కరవుల్ని తెచ్చిపెట్టే ప్రమాదం ఉందని సాలో హెచ్చరించారు. ఇదే సమయంలో నీటికి సరిహద్దులేం ఉండవని, ఒక దేశంలో నదీ పరివాహక ప్రాంతంలో జరిగే మార్పులు, మరో దేశంలోని నీటి లభ్యతను కూడా ప్రభావం చేయగలవని ఆమె స్పష్టం చేశారు. కాబట్టి ప్రపంచ దేశాలన్నీ నీటి డేటాను పరస్పరం పంచుకుంటూ ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడు మాత్రమే రానున్న ముప్పు నుంచి మానవాళిని కాపాడుకోగలమని చెప్పారు.

# సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్



సెమీకండక్టర్ రంగంలో భారత్ శరవేగంగా ముందుకు వెళ్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ చిప్ తయారీకి కొత్త, నమ్మకమైన కేంద్రాల అవసరం పెరుగుతున్న సమయంలో భారత్ గ్లోబల్ హబ్?గా సిద్ధమవుతోందని చెప్పారు. దేశంలో సెమీకండక్టర్ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని, దీంతో ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దిల్లీలో గురువారం ప్రారంభమైన సెమీకాన్ ఇండియా 2026 ఐదో ఎడిషన్‌లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

**చిప్ తయారీకి భారత్**

సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ దేశాలు కొత్త, విశ్వసనీయ ప్రాంతాలను వెతుకుతున్నాయని మోదీ చెప్పారు. భారత్ కూడా చిప్ తయారీకి ప్రాధాన్య కేంద్రంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. తయారీదారులు విజయవంతం కావడానికి అవసరమైన విధానాలు, నిబంధనలు, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఇప్పటికే దేశంలో 12 చిప్ తయారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని ప్రధాని వెల్లడించారు. రానున్న దశలో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. చిప్ డిజైన్, అసెంబ్లీకి మాత్రమే పరిమితం కాకుండా, చిప్ తయారీ, అధునాతన ప్యాకేజింగ్, పరికరాలు, ముడి పదార్థాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాలను కలిపి పూర్తి సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని వివరించారు.

**మిషన్ 2.0కు భారీగా నిధులు**

భారత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద ప్రభుత్వం కేటాయింపులను భారీగా పెంచిందని మోదీ తెలిపారు. మొదటి దశలో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న కేటాయింపులను 13.5 బిలియన్ డాలర్లకు పెంచినట్లు చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. దేశంలో సెమీకండక్టర్ రంగం ఎదగడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు కొత్త కంపెనీలు, ఉద్యోగాలు, పరిశోధన అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో కొన్ని ప్రాంతాలపై ఉన్న ఆధారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో భారత్‌కు ఇది ఒక పెద్ద అవకాశంగా మారుతుందని చెప్పారు.

**15 రోజుల్లోనే!**

భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో గత 15 రోజుల పరిణామాలను చూస్తే అర్థమవుతుందని మోదీ అన్నారు. సెప్టెంబర్‌లో ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ జరిగిందని గుర్తుచేశారు. అక్కడ ఏజెంటిక్ ఏఐ, టోకనైజేషన్, క్వాంటం టెక్నాలజీల ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చ జరిగిందన్నారు. అదే సమయంలో దేశంలో సుమారు 3 వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సరుకు రవాణా వేగం పెరుగుతుందని, లాజిస్టిక్స్ మరింత మెరుగవుతాయని తెలిపారు. మెరుగైన రవాణా వ్యవస్థ తయారీ రంగానికి మరింత బలాన్ని ఇస్తుందని మోదీ చెప్పారు.

**ఆర్థిక వృద్ధి- ప్రపంచ నమ్మకం**

భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని అన్నారు. అదే సమయంలో ప్రపంచ దేశాలకు భారత్‌పై ఉన్న విశ్వాసం కూడా పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుత సవాళ్ల మధ్య కూడా దేశం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని పేర్కొన్నారు. జపాన్‌కు చెందిన రేటింగ్ సంస్థ జేసీఆర్ఏ భారత్ రేటింగ్‌ను పెంచిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారత్‌లో తయారీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ సరఫరా వ్యవస్థలో కీలక భాగస్వామిగా ఎదగడానికి సెమీకండక్టర్ రంగం ఉపయోగపడుతుందని మోదీ తెలిపారు.

**విశ్వకర్మ జయంతి- సెమీకాన్‌కు అనుసంధానం**

విశ్వకర్మ జయంతి రోజున సెమీకాన్ ఇండియా కార్యక్రమం జరగడం ప్రత్యేకమని ప్రధాని అన్నారు. సృష్టి, నిర్మాణానికి విశ్వకర్మ ప్రతీకగా భారత సంప్రదాయంలో భావిస్తారని చెప్పారు. ఒకవైపు శతాబ్దాల నాటి నిర్మాణ సంప్రదాయం, మరోవైపు 21వ శతాబ్దపు సాంకేతికత, ఆలోచన ఈ రెండింటి కలయికే ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ లక్ష్యానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు దిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో సెమీకాన్ ఇండియా 2026 జరుగుతోంది. సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ద ఎకోసిస్టమ్ అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ సెమీకండక్టర్ రంగానికి చెందిన కంపెనీలు, నిపుణులు, పెట్టుబడిదారులు ఇందులో పాల్గొంటున్నారు.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్- ఇద్దరు ఉగ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సోహన్, ఖుబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జీవవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సెప్టంబర్ 16 (బుధవారం)న బ్రాటెల్ సోన్, ఖుబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.

**కొనసాగుతున్న ఆపరేషన్**

అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. హతమైన వారి గుర్తింపు, ఇతర వివరాలపై అధికారికంగా మరింత సమాచారం వెలువడాల్సి ఉంది.

**లష్కరే ఉగ్రవాది హతం**

ఇటీవల దక్షిణ కశ్మీర్‌లోని సైద్‌పొరా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా (రాజు) ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. జులై 8న ఐదు రోజుగా దాక్కొని ఉన్న ఎల్?ఈటీ ఉగ్రవాదని ఎన్?కౌంటర్?లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించాయి. ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి జల్లెడ పట్టాయి. రాత్రి వేళల్లో సైతం ఆపరేషన్ నిరాటంకంగా కొనసాగేలా ఆ ప్రాంతమంతా ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే జులై 8 ఉదయం ఉగ్రవాదులు బలగాలకు తారసపడగా కాల్పులు జరిపారుయ. వాటికి ప్రతిగా భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం సమీపంలో ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించారు. అతడిని జాకిర్ అహ్మద్ గనీగా గుర్తించారు. ఘటనాస్థలికి సమీపంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి గుర్తించినట్లు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. మరో ఉగ్రవాది లతీఫ్ కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మేలో దేశాన్ని కుదిపేసిన పుల్వామా ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి అర్జుమంద్ గుల్జార్ అలియాస్ బుర్హాన్ హంజా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైనట్లు తెలిసింది. గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో తీవ్రంగా గాయ పడిన హంజా, రావల్పిండి కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని క్షేత్రస్థాయిలో దృఢంగా అమలు చేయడం దేశంలోనే తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాకుండా నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సమాధానాలను ఇచ్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ హయాంలోనే దేశంలో నక్సలిజం నిర్మూలించామని గుర్తు చేశారు. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. అలాగే దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్గత భద్రత, సరిహద్దు నిర్వహణలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా అమిత్ షా ప్రస్తావించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానం క్షేత్రస్థాయిలో అమలు కావడాన్ని దేశం మొదటిసారిగా చూసింది. ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి నిర్ణయాలు జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ ఇక కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని నిరూపించాయి. నిర్ణయాత్మకమైన సమాధానాలను ఇస్తుందని ప్రపంచానికి చాటిచెప్పాయి. దేశంలో అంతర్గత తిరుగుబాట్లను సమర్థవంతంగా అదుపు చేశాం. అలాగే దీర్ఘకాలిక ప్రాదేశిక, జాతిపరమైన సమస్యలు పరిష్కారం దిశగా సాగుతున్నాయి. నక్సలిజాన్ని నిర్మూలించాం. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యాయి. దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయి. దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత అనేది ఒక కీలకమైన పునాది. "

**కర్ణాటక ప్రజలకు షా శుభాకాంక్షలు**

మరోవైపు, హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాంలు, రజాకార్ల క్రూర పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులకు కేంద్ర హోం అమిత్ షా నివాళులర్పించారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రజలకు హైదరాబాద్ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రక దినం భావి తరాలకు దేశభక్తి, ధైర్యసాహసాల స్ఫూర్తిని నిరంతరం గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. "హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా కర్ణాటక ప్రజలకు శుభాకాంక్షలు. అవిభక్త భారతదేశాన్ని నిర్మించే క్రమంలో నిజాంలు, రజాకార్ల క్రూర పాలనను అంతం చేసిన స్వేచ్ఛా కాంక్ష, దేశభక్తి అనే అజేయమైన స్ఫూర్తిని ఈ రోజు భావి తరాలకు గుర్తుచేస్తూనే ఉంటుంది. స్వాతంత్ర్య పోరాట అమరవీరులకు వందనాలు." అని ఎక్స్‌లో అమిత్ షా మరో పోస్ట్ పెట్టారు.


**ప్రధానికి ముర్ము, చంద్రబాబు, పవన్ పుట్టినరోజు శుభాకాంక్షలు**

మరోవైపు, గురువారం నరేంద్ర మోదీ పుట్టిన రోజు కావడంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు ప్రధానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన 25 ఏళ్లలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుపరిపాలనను అందించారని నరేంద్ర మోదీని ముర్ము కొనియాడారు. ఎన్నో నూతన ప్రమాణాలను నెలకొల్పారని ప్రశంసించారు. ఈ ప్రజా సేవను మరింతకాలం కొనసాగించేలా మోదీ మరింత ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి ఒక గొప్ప ప్రజాదరణ పొందిన ప్రధానిగా దేశాన్ని నడిపించడం వరకు 25 ఏళ్ల మోదీ ప్రజాసేవ భారత్ అభివృద్ధి ప్రయాణానికి నూతన వేగాన్ని ఇచ్చిందన్నారు. మోదీ సేవాగుణం, సంకల్పం, సుపరిపాలన, విజన్ దేశంలోని 140 కోట్ల మంది ప్రజల్లో స్ఫూర్తి నింపుతోందని అభిప్రాయపడ్డారు. భరతమాత సేవలో నిరంతరం శ్రమిస్తున్న మోదీకి వేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు.

**మోదీకి దేవేగౌడ బర్త్ డే విషెస్**

ప్రధాని నరేంద్ర మోదీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ప్రధాని, జనతా దళ్ (సెక్యులర్) అధినేత హెచ్‌డీ దేవెగౌడ. గురువారం మోదీ జన్మదినం కావడంతో విషెస్ చెబుతూ ఓ లేఖను రాశారు. దీన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో షేర్ చేశారు. నరేంద్ర మోదీ సుదీర్ఘకాలం జీవించాలని, ఆరోగ్యంగా ఉండాలని దేవేగౌడలో లేఖలో ఆకాంక్షించారు. దేశాన్ని ముందుకు నడిపించడంలోనూ, దేశ సేవలోనూ నిరంతరం శక్తిని కలిగి ఉండాలని అన్నారు.

## '140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం'




రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేసే దేశాలపై సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించటంపై భారత్ దీటుగా స్పందించింది. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను కాపాడటానికి కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇంధన అవసరాలను వివిధ వనరుల నుంచి తీర్చుకుంటూ, మారుతున్న అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది.

అమెరికా ప్రతిపాదిత ఆంక్షల ప్రభావంపై భారత్ గత కొన్ని నెలలుగా ఆ దేశ అధికారులతో చర్చలు జరిపినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలపైనే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపైనా ఈ తరహా చర్యల ప్రభావం ఉండొచ్చని భారత ప్రతినిధులు అమెరికా అధికారులకు వివరించినట్లు వెల్లడించింది. ఇంధన దిగుమతుల విషయంలో భారత్ ఒకే దేశంపై ఆధారపడకుండా వివిధ మార్గాలను అనుసరిస్తోందని కేంద్రం పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితులు మారుతున్న కొద్దీ కొనుగోలు వనరులను కూడా సర్దుబాటు చేసుకుంటామని తెలిపింది. అమెరికా బిల్లు ముందుకు సాగుతున్న నేపథ్యంలో భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని, తదుపరి పరిణామాలను బట్టి ప్రభుత్వం స్పందిస్తుందని తెలిపింది. అదే సమయంలో దేశీయ వాణిజ్య, పరిశ్రమల సంస్థలతో కలిసి పనిచేసి కొత్త పరిణామాల వల్ల ఎదురయ్యే ప్రభావాలను ఎదుర్కొనేందుకు చర్యలు చేపడతామని పేర్కొంది.

**అమెరికా సభలో బిల్లుకు ఆమోదం**

రష్యా, ఇరాన్‌పై ఆంక్షలను మరింత కఠినతరం చేసే 'లిండ్సే ఓ. గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026'కు అమెరికా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదం తెలిపింది. మొత్తం 262 మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా, 159 మంది వ్యతిరేకించారు. ఇప్పటికే అమెరికా సెనెట్‌లోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించింది. దీంతో తదుపరి ప్రక్రియ కోసం బిల్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వద్దకు వెళ్లింది. ఈ చట్టంలో రష్యా ప్రభుత్వ అధికారులు, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగ్ వ్యవస్థతో పాటు ఆ దేశ ఇంధన ఎగుమతులకు సంబంధించిన సంస్థలు, నౌకలపై చర్యలకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. ముఖ్యంగా రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేసే ప్రధాన దేశాలపై అమెరికా అదనపు ఒత్తిడి తీసుకొచ్చేలా నిబంధనలు రూపొందించారు.

**భారత్‌కు 100 శాతం సుంకం ముప్పు?**

ఈ బిల్లులోని కీలక నిబంధన అమెరికా అధ్యక్షుడికి రష్యా పెట్రోలియం లేదా సహజవాయువు దిగుమతి చేసుకునే ఐదు అతిపెద్ద దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం కల్పిస్తుంది. రష్యా చమురు కొనుగోలు చేసే ప్రధాన దేశాల్లో భారత్, చైనా ఉండటంతో ఈ నిబంధనల ప్రభావం భారత్‌పైనా పడే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. అయితే బిల్లు ఆమోదమైనంత మాత్రాన భారత్‌పై తక్షణమే 100 శాతం సుంకం అమల్లోకి వచ్చినట్లు కాదు. చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, అందులో పేర్కొన్న పరిస్థితులు నెరవేరితే అమెరికా అధ్యక్షుడు ఆ అధికారాన్ని వినియోగించాల్సి ఉంటుంది. అంటే ప్రస్తుతానికి ఇది తక్షణ సుంకం కాకుండా భవిష్యత్తులో సుంకం విధించే అవకాశం కల్పించే చట్టపరమైన మార్గం మాత్రమే. రష్యాపై ఆంక్షలతో పాటు ఇరాన్‌కు సంబంధించిన ఆంక్షలను కూడా చేర్చారు. ట్రంప్ కోరిన మేరకు ఇరాన్‌పై ప్రస్తుతం ఉన్న ఆంక్షలను మరో ఐదేళ్లు పొడిగించే అంశం కూడా బిల్లులో ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily
శుక్రవారం 18 సెప్టెంబర్ 2026

## సంపాదకీయం

# యూపీఐకి రుసుం మలుపు

భారత్ మళ్లీ నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థవైపు మళ్లనుందా? గత దశాబ్దకాలంలో భారతీయుల చెల్లింపుల విధానాన్నే సమూలంగా మార్చేసి, ప్రపంచానికి భారత్ అందించిన అతిపెద్ద ఆవిష్కరణల్లో ఒకటిగా నిలిచిన యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్).. ఇకపై పూర్తిగా ఉచితం కాదు. అక్టోబర్ 15 నుంచి రూ.2,000 కంటే ఎక్కువ విలువైన యూపీఐ లావాదేవీలపై వ్యాపారులు 0.4 శాతం యూజర్ రుసుము (మర్చంట్ డిస్కౌంట్ రేట్) చెల్లించాల్సి ఉంటుంది. యూపీఐని 2016 ఏప్రిల్ 11న ప్రారంభించినా, ఈ భావనపై పని 2012లోనే మొదలైంది. నందన్ నీలేకని నేతృత్వంలో బ్యాంకర్లు, పరిశ్రమ నిపుణుల బృందం మొబైల్ ఫస్ట్, పరస్పర అనుసంధాన చెల్లింపుల వ్యవస్థను రూపొందించేందుకు కృషి చేసింది. అయితే దీని విజయం మాత్రం, నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు 2020 జనవరి 1న ప్రభుత్వం యూపీఐపై ఎండీఆర్‌ను పూర్తిగా రద్దు చేసిన తర్వాతే వచ్చింది. కొద్ది సంవత్సరాల్లోనే యూపీఐ అపారమైన విజయాన్ని సాధించింది. వీధి వ్యాపారుల నుంచి పెద్ద రిటైలర్ల వరకు అందరూ మొబైల్ ఫోన్ల ద్వారా తక్షణమే డబ్బు అందుకోవడం మొదలుపెట్టారు. అయితే ఈ వ్యయాన్ని ఎక్కువగా భరించింది మాత్రం ప్రభుత్వం, బ్యాంకులు, చెల్లింపుల కంపెనీలే. ఎన్‌పీసీఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అంచనా ప్రకారం, సర్వర్లు, బ్యాండ్‌విడ్త్, మోసాల నివారణ, బ్యాంకు సాంకేతిక మద్దతువంటి వాటికి యూపీఐని నిర్వహించేందుకు ఏటా సుమారు రూ.20,000 కోట్లు ఖర్చవుతున్నట్టు పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2026 ఆగస్టు నెలలోనే యూపీఐ ద్వారా 2,451 కోట్ల లావాదేవీలు, రూ.29.9 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయంటే, ఈ వ్యవస్థ ఎంత భారీస్థాయికి చేరుకుందో అర్థమవుతుంది. ప్రస్తుతం భారత్‌లో దాదాపు 85 శాతం రిటైల్ లావాదేవీలు యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ఇంతటి విజయవంతమైన నమూనాను ఏ ప్రభుత్వమైనా మార్చడం అత్యంత కష్టతరమైన పనే. అయితే ఈ వ్యయాన్ని పంచుకుంటున్న బ్యాంకులు మాత్రం, భరించగలిగే వారి నుంచైనా కనీసం కొంత రుసుము వసూలు చేసేందుకు అనుమతించాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయి.

అక్టోబర్ 15నుంచి కొన్ని యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్‌ను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయం, యూపీఐ వ్యవస్థలో ఉన్న సంపూర్ణ సున్నా-రుసుము విధానానికి తెరదించినప్పటికీ, వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు మాత్రం ఉచితంగానే కొనసాగేలా ఇది జాగ్రత్త వహించింది. ఇతర విభాగాల్లో కూడా ఎండీఆర్ పరిధి అత్యంత పరిమితంగానే ఉంటుంది. ఇది కేవలం రూ.2,000 దాటిన వ్యక్తి-వ్యాపారి (పీ2ఎం) లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ రుసుమును కస్టమర్ కాకుండా వ్యాపారే చెల్లించాల్సి ఉంటుంది. యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ.లక్ష వరకు ఆదాయం పొందే చిన్న వ్యాపారులకు కూడా మినహాయింపు లభించింది. రైల్వేలు, ఇంధనం, టెలికాం, బీమా, యుటిలిటీలు, విద్య, వ్యవసాయ ఉత్పాదకాల వంటి అత్యవసర, తక్కువ మార్జిన్ రంగాలకు రుసుము లావాదేవీకి కేవలం రూ.5కే పరిమితం చేశారు. రూ.75,000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలపై ప్రామాణిక ఎండీఆర్‌ను గరిష్ఠంగా రూ.300కే పరిమితం చేయనున్నారు. అంటే రూ.3,000 చెల్లింపుపై రూ.12 మాత్రమే ఎండీఆర్‌గా ఉండగా, రూ.లక్ష చెల్లింపు రూ.400కు బదులు గరిష్ఠంగా రూ.300 మాత్రమే వసూలు చేస్తారు. మొత్తం వ్యాపారి లావాదేవీల్లో కేవలం నాలుగు శాతం మాత్రమే దీని ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎండీఆర్ ప్రభావానికి గురికాకుండా అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. అయితే అసలైన సవాలు మాత్రం ఈ రక్షణ చర్యలను అమలు చేయడంలోనే ఉంటుంది. కొంతమంది వ్యాపారులు కొన్ని అదనపు రూపాయలు వసూలు చేసేందుకు అన్ని లావాదేవీలపైనా "యూపీఐ చార్జి" విధించి ఈ రుసుమును తిరిగి రాబట్టుకునేందుకు ప్రయత్నించవచ్చు. నగదు చెల్లింపులకు డిస్కౌంట్లు ఆఫర్ చేయడం, లేదా బిల్లులను రూ.2,000 కంటే తక్కువ మొత్తాలుగా విభజించడం వంటి పద్ధతులను వారు అనుసరించే అవకాశముంది. ఇలాంటి పద్ధతులు ఈ విధానాన్ని, ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించే దిశగా సాధించిన పురోగతిని రెండింటినీ దెబ్బతీస్తాయి.

ఎండీఆర్‌ను వినియోగదారులపైకి బదిలీ చేయకూడదన్న ప్రభుత్వ ఆదేశానికి, అందుబాటులో ఉండే ఫిర్యాదు వ్యవస్థ, పదేపదే ఉల్లంఘనలకు పాల్పడేవారికి జరిమానాలు తప్పనిసరిగా తోడు కావాలి. ఈ పరివర్తనను ప్రభుత్వం సమర్థంగా నిర్వహించలేకపోతే, భారత్ మళ్లీ ప్రధానంగా నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారే ప్రమాదముంది. అలా జరిగితే, కేవలం కొన్ని రూపాయల కోసం అత్యంత విజయవంతమైన యూపీఐ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్న నిందను ప్రభుత్వం మోయాల్సి వస్తుంది. ఇది బంగారు గుడ్లు పెట్టే బాతును చంపేసిన అత్యాశాపరుడి కథను తలపిస్తుంది.

అయితే ఎన్‌పీసీఐ ఈ ఎండీఆర్ ఆదాయంలో 5 శాతాన్ని చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో యూపీఐ వినియోగాన్ని విస్తరించేందుకు ప్రత్యేక నిధిగా కేటాయించడం ఒక సానుకూల అంశం. పేటీఎం, పైన్ ల్యాబ్స్, ఫోన్‌పే, రేజర్‌పే వంటి ఫిన్‌టెక్ కంపెనీలకు కూడా ఈ మార్పు కొత్త ఆదాయ అవకాశాలను సృష్టించనుంది. ఎందుకంటే ఈ రుసుము యూపీఐ పర్యావరణ వ్యవస్థలోని భాగస్వాముల మధ్య పంపిణీ అవుతుంది. బ్రెజిల్‌లోని పిక్స్ చెల్లింపుల వ్యవస్థ 0.22 శాతం ఎండీఆర్‌తో కూడా వేగంగా వృద్ధి చెందుతున్న ఉదాహరణను చూస్తే, స్వల్ప రుసుము యూపీఐ వృద్ధిని పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. అయినప్పటికీ, భారత్‌లాంటి విభిన్న ఆర్థిక వర్గాలున్న దేశంలో ఈ మార్పును జాగ్రత్తగా, పారదర్శకంగా అమలు చేయడమే అసలైన సవాలు. చిన్న వ్యాపారులు, పేద వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ విధానం లక్ష్యాన్ని నెరవేర్చాలంటే, ప్రభుత్వం అమలు యంత్రాంగంపై నిరంతర నిఘా ఉంచడం, ఉల్లంఘనలను కఠినంగా అరికట్టడం అత్యవసరం. డిజిటల్ చెల్లింపుల విప్లవాన్ని కొనసాగిస్తూనే, యూపీఐ వ్యవస్థ ఆర్థికంగా స్థిరంగా, దీర్ఘకాలికంగా నిలదొక్కుకునేలా చూడటమే ప్రభుత్వం ముందున్న అసలైన లక్ష్యం కావాలి.

---

## పనికొచ్చే పలుకు



# ఫిట్‌నెస్‌కు లిట్మస్ టెస్ట్!

**జిమ్‌లో కాదు... డైనింగ్ టేబుల్ దగ్గరే అసలైన పరీక్ష!**

ఒక బర్గర్ ఫొటో కనిపించింది... ఆర్డర్ చేద్దామనిపించింది.

ఒక కేక్ ముక్క కనిపించింది... 'ఈరోజొక్కటే కదా!' అనిపించింది.

'అందరూ తింటున్నారు.. నేనొక్కడినే ఎందుకు?' అనిపిస్తోంది.

ఇదే నేటి లైఫ్‌స్టైల్. ఫుడ్ ఇప్పుడు ఆకలి తీర్చే వస్తువు మాత్రమే కాదు. అది ఒక మూడ్, ఒక ఎక్స్‌పీరియన్స్, ఒక సోషల్ ట్రెండ్. ముఖ్యంగా జెన్ జెడ్ ప్రపంచంలో ఫుడ్ రీల్స్, ఫుడ్ వ్లాగ్స్, డెలివరీ యాప్స్, కేఫే కల్చర్.. తినాలనే కోరికను మరింత పెంచుతున్నాయి. ఆకలి లేకున్నా స్క్రీన్‌పై కనిపించే ఫుడ్ మెదడులో ఆకలిని సృష్టిస్తోంది.

ఇక్కడే అసలైన ఫిట్‌నెస్ టెస్ట్ మొదలవుతుంది.

జిమ్‌లో ట్రైనర్ చెప్పిన ఎక్సర్‌సైజ్ చేయడం ఒక విషయం. కానీ ఇంటికి వెళ్లిన తర్వాత 'ఇంత వర్కౌట్ చేశాను కదా.. ఏదైనా తినొచ్చు' అనే మనసును కంట్రోల్ చేయడం మరో విషయం. శరీరాన్ని కదిలించడం కంటే, మనసును ఆపుకోవడం చాలాసార్లు కష్టం. అయితే ఆహార నియంత్రణ అంటే నచ్చిన ప్రతిదానికీ దూరంగా ఉండటం కాదు. డైట్ పేరుతో జీవితాన్ని శిక్షగా మార్చుకోవాల్సిన అవసరం కూడా లేదు. అసలు విషయం ఒక్కటే -'నాకు ఇది కావాలి'కి, 'నా శరీరానికి ఇది అవసరం'కి మధ్య తేడా తెలుసుకోవడం.

ఆకలి లేకుండా తినకపోవడం. కడుపు నిండిన తర్వాత ఆపుకోవడం. ప్రతిరోజూ జంక్‌ఫుడ్‌ను అలవాటుగా మార్చుకోకపోవడం. ఇంటి ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వడం. తీపి కనిపించిన ప్రతిసారీ దానిని తిరస్కరించాల్సిన అవసరం లేకున్నా.. ప్రతి కోరికను వెంటనే తీర్చుకోవాల్సిన అవసరం లేదని తెలుసుకోవడం. ఇవి చిన్న విషయాల్లా కనిపిస్తాయి. కానీ లైఫ్‌స్టయిల్‌ను మార్చేది పెద్ద నిర్ణయాలు కాదు.. ప్రతిరోజూ తీసుకునే చిన్న నిర్ణయాలే.

నిజానికి ఫిట్‌నెస్ అనేది అద్దంలో కనిపించే శరీరం గురించి మాత్రమే కాదు. ఉదయం లేవగానే తేలికగా అనిపించడం, రోజంతా యాక్టివ్‌గా ఉండటం, మెట్లు ఎక్కినప్పుడు శరీరం సహకరించడం, మంచి నిద్ర, మెరుగైన మూడ్, మన మీద మనకు పెరిగే నమ్మకం.. ఇవన్నీ ఫిట్‌నెస్‌లో భాగమే. అందుకే ఫిట్‌నెస్‌ను ఒక '30 డేస్ ఛాలెంజ్'గా కాకుండా 'లైఫ్‌టైమ్ హ్యాబిట్'గా చూడాలి. ఈరోజు ఒక మంచి ఎంపిక. రేపు మరో మంచి ఎంపిక. అలా రోజులు గడిచేకొద్దీ మన ఎంపికలే మన లైఫ్‌స్టయిల్‌ను నిర్మిస్తాయి. ఫిట్‌గా ఉండటం అంటే ఎప్పుడూ ఎక్కువ చేయడం కాదు. అవసరం లేనప్పుడు 'వద్దు' అని చెప్పగలగడం కూడా. జిమ్‌లో మనం శరీరానికి ట్రైనింగ్ ఇస్తాం. డైనింగ్ టేబుల్ దగ్గర మాత్రం మనసుకు ట్రైనింగ్ ఇస్తాం. అక్కడే మొదలవుతుంది అసలైన ఫిట్‌నెస్.


*Fitness is not a goal.*
*It's a way of life.*

---

# అక్షరాలా అగ్నిగుండంలా.. భారత్

మన దేశంలో ఒకనాటి ప్రసిద్ధ జోక్ ఏంటంటే.. ఉత్తర భారతదేశంలో వేసవి, వర్షాకాలం, శీతాకాలం అనే మూడు ఋతువులుంటే, ద్వీపకల్ప భారతదేశంలో మాత్రం వేడి, మరింత వేడి, అత్యంత వేడి అనే మూడు ఋతువులు ఉంటాయని! మార్చి చివరినుంచి మే చివరి వరకు దక్షిణ భారతదేశం మొత్తాన్ని అంటుకుపోయేలా చెమటలు పట్టించే తేమతో కూడిన వాతావరణం కమ్మేస్తుండటంతో, తేలికపాటి వాతావరణ పరిస్థితులకు అలవాటుపడిన సందర్శకుల మనసుల్లో ఈ అభిప్రాయం శాశ్వతంగా నాటుకుపోయింది. తమ పర్యాటక, వినోద యాత్రలను కొనసాగించాలంటే వారికి దీన్ని భరించడం తప్ప వేరే మార్గం లేకుండేది. ప్రస్తుతం, ఎల్‌నినో ప్రభావం దేశంలోని అన్ని వర్గాల ప్రజలపైనా అప్పుడే కనిపిస్తోంది. లోటు వర్షపాతం ఈ ఏడాది చివరి త్రైమాసికంలో అనేక సరఫరా గొలుసులను దెబ్బతీసే ప్రమాదం పొంచి ఉంది. దీనికి తోడు, విపరీతమైన వేడి విద్యుత్ సరఫరాపై ఒత్తిడి పెంచుతూ, దేశవ్యాప్తంగా గృహాల్లో తలసరి వినియోగాన్ని పెంచేసింది. ఇప్పుడు వెలువడిన ఒక కొత్త విశ్లేషణ ప్రకారం, జూన్-ఆగస్టు మధ్య కాలంలో వాతావరణ మార్పువల్ల కలిగిన ప్రమాదకర వేడిమికి కనీసం 30 రోజుల పాటు గురైన ప్రజల సంఖ్యలో (సుమారు 11.7 కోట్లు) ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఆసియా దేశాల్లో చైనా (9.4 కోట్లు), ఇండోనేషియా (8.3 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉండగా, భారత్ ఈ జాబితాలో స్పష్టంగా అగ్రభాగాన నిలవడం ఆందోళనకరమైన అంశం.

1991-2020 కాలంతో పోలిస్తే ఒక స్థానిక ప్రాంతంలో నమోదైన ఉష్ణోగ్రతల్లో 90 శాతంకంటే ఎక్కువ వేడిగా ఉండే రోజులను ఈ అధ్యయనం ప్రమాదకర వేడి రోజులుగా నిర్వచించింది. వేడివల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరగడం మొదలయ్యే స్థాయి ఇది. ఖండాల వారీగా చూస్తే, ప్రమాదకర వేడికి గురైన అత్యధిక జనాభా ఆసియాలోనే నమోదైంది. ఖండం జనాభాలో 58 శాతంమంది, అంటే 280 కోట్లమంది, కనీసం 30 రోజులపాటు ఈ ప్రమాదకర వేడికి గురయ్యారని విశ్లేషణ పేర్కొంది. స్వతంత్ర శాస్త్రవేత్తలు, సమాచార నిపుణుల బృందమైన క్లైమేట్ సెంట్రల్ తాజాగా విడుదల చేసిన 'రిస్కీ హీట్ యాడెడ్ బై క్లైమేట్ చేంజ్: జూన్ టు ఆగస్ట్ 2026' నివేదిక ప్రకారం, ఈ ఏడాది జూన్-ఆగస్టు మధ్య భారత్‌లో సగటు ఉష్ణోగ్రత 1991-2020 సగటుతో పోలిస్తే 0.7 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదైంది. ఈ వేసవిలో సగటు భారతీయుడు వాతావరణ మార్పు తీవ్రంగా ప్రభావితం చేసిన ఉష్ణోగ్రతలను సుమారు 39 రోజులపాటు అనుభవించాడని కూడా ఈ అధ్యయనం వెల్లడించింది. అత్యంత ప్రమాదకర వేడి రోజులు నమోదైన నగరాల్లో శ్రీనగర్ (53 రోజులు) అగ్రస్థానంలో నిలవగా, చెన్నై (40 రోజులు), రాజ్‌కోట్ (29), అమృత్‌సర్ (29), లక్నో (27) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. వాతావరణ మార్పు తీవ్రంగా ప్రభావితం చేసిన అత్యధిక రోజులు (86 రోజులు) ముంబైలో నమోదైనట్టు ఈ నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే, జూన్-ఆగస్టు మధ్య కాలంలో 150 కోట్లకు పైగా ప్రజలు కనీసం 30 రోజుల పాటు వాతావరణ మార్పు వల్ల కలిగిన ప్రమాదకర వేడిని అనుభవించారు.




ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సాంప్రదాయకంగా చల్లని ప్రాంతంగా పేరొందిన శ్రీనగర్ వంటి ప్రదేశాలు కూడా వాతావరణ మార్పు పట్టులో చిక్కుకుపోయాయి. వాస్తవానికి, గత ఏడు దశాబ్దాల్లోనే శ్రీనగర్ తన అత్యధిక జూలై ఉష్ణోగ్రతను నమోదు చేసుకుని, పాదర్శకంగా వాతావరణ మార్పు ప్రభావాన్ని ప్రదర్శించింది.

**వాతావరణ మార్పు అనేది ఒక సుదూర భవిష్యత్తు ముప్పు కాదని, అది ఇప్పటికే మన నిత్యజీవితంలో భాగమైపోయిందని గుర్తించాల్సిన తరుణమిది. ఈ వాస్తవాన్ని అంగీకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, రాబోయే వేసవులు ఇంతకంటే మరింత కఠినతరంగా మారే ప్రమాదముంది!**

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సాంప్రదాయకంగా చల్లని ప్రాంతంగా పేరొందిన శ్రీనగర్‌వంటి ప్రదేశాలు కూడా వాతావరణ మార్పు పట్టులో చిక్కుకుపోయినట్టు కనిపిస్తుండగా, సాధారణంగా వేడి ప్రాంతమైన చెన్నైవంటి నగరాలు తమ నివాసితుల బాధను మరింత ఎక్కువ రోజుల ప్రమాదకర వేడితో పొడిగించాయి. వాస్తవానికి, గత ఏడు దశాబ్దాల్లోనే శ్రీనగర్ తన అత్యధిక జూలై ఉష్ణోగ్రతను నమోదు చేసుకుని, పాదర్శకంగా వాతావరణ మార్పు ప్రభావాన్ని ప్రదర్శించింది. ఇది చాలామంది పర్యావరణ కార్యకర్తలను, నిపుణులను లోతైన ఆలోచనలో పడేసి ఉంటుంది. వారు ఇప్పటివరకు స్వయంచాలకంగా చేసుకుంటూ వచ్చిన అంచనాలకు మించి ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. అలాగే, మానవ మనుగడ అంతానికి తరచుగా జోస్యం చెప్పే వినాశన ప్రవక్తలు కూడా, పరిస్థితులు తమ వాదనలకు అనుకూలంగా కనిపిస్తున్న నేపథ్యంలో, తమ వాదనలను మరోసారి సరిచూసుకోవాల్సి ఉంటుంది. జీవితానికి తనదైన పిచ్చిలోనూ ఒక పద్ధతి ఉంది, రాబోయే దశాబ్దాల్లో 'సమర్థులే మనుగడ సాగిస్తారు' అన్నదే జీవన మంత్రంగా మారనుంది. ఈ నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్‌లో ఒక్క ఐదు రోజుల వడగాడ్పువల్లే సుమారు 8,056 అదనపు మరణాలు సంభవించే అవకాశం ఉందని ఒక అధ్యయనం అంచనా వేయడం గమనార్హం. ఇది కేవలం నమూనా ఆధారిత అంచనా మాత్రమేనని గుర్తుంచుకోవాలి. మే నెలలో వరుసగా నాలుగు రోజుల పాటు గరిష్ఠ విద్యుత్ డిమాండ్ కొత్త రికార్డులను నెలకొల్పి, మే 21న 270.82 గిగావాట్లకు చేరుకోవడం, ప్రపంచంలోని 50 అత్యంత వేడి నగరాల్లో అన్నీ భారత్‌లోనే ఉండటం (అందులో ఉత్తరప్రదేశ్‌లోనే 26 నగరాలు) వంటివి, వాతావరణ మార్పు కేవలం భవిష్యత్తు సమస్య కాదని, ప్రస్తుత వాస్తవికత అని స్పష్టం చేస్తున్నాయి.

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో, కేవలం అంచనాలు, హెచ్చరికలతో సరిపెట్టుకోకుండా, దీర్ఘకాలిక పరిష్కారాల దిశగా భారత్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేడిమి ప్రభావాలను ముందస్తుగా అంచనా వేసే జిల్లాస్థాయి హీట్‌వేవ్ మ్యాపింగ్‌ను భారత వాతావరణ శాఖ ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినప్పటికీ, దాన్ని క్షేత్రస్థాయిలో సమర్థంగా వినియోగించుకోవడంలో ఇంకా చాలా చేయాల్సి ఉంది. పట్టణ ప్రణాళికల్లో వేడిని తట్టుకునే మౌలిక వసతులు.. పచ్చదనం పెంచడం, చల్లని పైకప్పులు, నీటి వనరుల పరిరక్షణ వంటివి తప్పనిసరి చేయాలి. గ్రిడ్ సామర్థ్యాన్ని పెంచుకోవడం, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను మరింత విస్తృతంగా వినియోగంలోకి తేవడం ద్వారా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను ఎదుర్కోవాలి. అదే సమయంలో, వృద్ధులు, పిల్లలు, రోజువారీ కూలీలు వంటి బలహీన వర్గాలను వడగాడ్పుల నుంచి రక్షించే ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి. చివరిగా, వాతావరణ మార్పు అనేది ఒక సుదూర భవిష్యత్తు ముప్పు కాదని, అది ఇప్పటికే మన నిత్యజీవితంలో భాగమైపోయిందని గుర్తించడమే మొదటి అడుగు. ఈ వాస్తవాన్ని అంగీకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, రాబోయే వేసవులు ఇంతకంటే మరింత కఠినతరంగా మారే ప్రమాదముంది! ■

---



నైపుణ్యమే ఎప్పటికీ చెరిగిపోని ఆస్తి!
మీ నైపుణ్యాలు ఎవరూ దోచుకోలేని గొప్ప ఆస్తులు.
మీరు ఎంతటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగలిగితే.. అన్ని ఎక్కువ అవకాశాలు మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయి. ఏదైనా సాధించగానే నేర్చుకోవడం ఆపేయకూడదు.
మారుతున్న కాలానికి అనుగుణంగా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ, మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకున్నప్పుడే సమాజంలో మీ విలువ ఎప్పటికీ తగ్గకుండా ఉంటుంది.

-మహాదేవ

---

## వింతల్లో వింతలు

# ఉప్పు-కారం కలెక్షన్‌లో సూపర్ లేడీ!



ఉప్పు, మిరియాల పొట్లాలను సేకరిస్తూ గిన్నిస్ రికార్డు సాధించడం విన్నారా? అమెరికాలోని విస్కాన్సిన్‌కు చెందిన 67 ఏళ్ల లిండా షుల్జ్ దీన్ని నిజం చేసి చూపించారు! 2024లో 494 జతల పొట్లాలతో రికార్డు సృష్టించిన ఆమె, మరుసటి ఏడాదే సన్నీ మోలీనా చేతిలో టైటిల్ కోల్పోయారు. కానీ పట్టు వదలని లిండా ఈసారి ఏకంగా 754 జతలతో రికార్డును తిరిగి కైవసం చేసుకున్నారు! అర్బీస్ రెస్టారెంట్ పొట్లాలతో మొదలైన ఈ సేకరణలో, హవాయియన్ ఎయిర్‌లైన్స్ షర్టు డిజైన్ పొట్లాలే తనకు అత్యంత ఇష్టమైనవని లిండా చెప్పుకొచ్చారు!

# మూడో టీ20లో టీమిండియా విజయం

స్వదేశంలో అఫ్గానిస్తాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను టీమిండియా 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఢిల్లీ వేదికగా గురువారం జరిగిన చివరి టీ20 మ్యాచ్‌లో టీమిండియా 127 పరుగుల తేడాతో అఫ్గానిస్తాన్‌పై విజయం సాధించింది. 222 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్తాన్ భారత బౌలర్ల ధాటికి 14.1 ఓవర్లలో 94 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ ఇబ్రహీం జద్రన్ (25) మినహా మిగతావాళ్లు బ్యాటింగ్‌లో దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయి చెరో 3 వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ 2 వికెట్లు, యశ్ ఠాకూర్, బుమ్రాలు తలా ఒక వికెట్ పడగొట్టారు. అంతకముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (34 బంతుల్లో 108; 9 ఫోర్లు, 11 సిక్సర్లు) శతకంతో విధ్వంసం సృష్టించగా.. సంజూ శాంసన్ (35 బంతుల్లో 50) అర్ధసెంచరీ సాధించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (29) రాణించాడు. అఫ్గానిస్తాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్‌జయ్ 2 వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్, అబ్దుల్లా అహ్మద్‌జయ్ చెరొక వికెట్ తీశారు. అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ టీమిండియానే విజయం సాధించి ఆఫ్గన్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. శతకంతో చెలరేగిన ఓపెనర్ అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.




### 'వచ్చామా.. కసితీరా కొట్టామా.. వెళ్లామా; ఇదే నా స్టైల్'

అఫ్గానిస్తాన్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ 30 బంతుల్లోనే సెంచరీ సాధించి పలు రికార్డులు బద్దలుకొట్టాడు. భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును అభిషేక్ తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటివరకు ఆ రికార్డు రోహిత్ శర్మ (35 బంతులు) పేరిట ఉండేది. ఇక మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను టీమిండియా 3-0తో ఆఫ్గన్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.

ఇక మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా 127 పరుగుల భారీ తేడాతో అఫ్గానిస్తాన్‌ను మట్టికరిపించింది. మ్యాచ్ విజయం అనంతరం 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్న అభిషేక్ శర్మ తన ప్రదర్శనపై స్పందించాడు. రికార్డులు తనకు ముఖ్యం కాదని, మ్యాచ్‌లో బరిలోకి దిగితే వచ్చామా.. కసితీరా కొట్టామా.. వెళ్లామా అన్నట్లుగా తన బ్యాటింగ్ స్టైల్ ఉంటుందని అభిషేక్ తెలిపాడు. "ముందుగా ఇవాళ మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకుల్లో ఎవరిదైనా పుట్టినరోజు ఉంటే వారికి నా ప్రత్యేక శుభాకాంక్షలు. నేను సాధించిన సెంచరీ వారికి గిఫ్ట్ అని భావిస్తున్నా. ఇక రెండు సంవత్సరాల క్రితం, మేము ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఆడి అన్ని జట్లపై ఆధిపత్యం చెలాయించాలని నిర్ణయించుకున్న విషయం నాకు బాగా గుర్తుంది. ఆ ప్రణాళిక ఒక సంవత్సరం పాటు చక్కగానే పనిచేసింది. ఈలోగా రెండు (ఇంగ్లండ్, ఐర్లాండ్) సిరీస్‌లు మాకు ప్రతికూల ఫలితాలను ఇచ్చాయి. కానీ ఒకటి రెండు చెడ్డ సిరీస్‌లు మా బ్యాటింగ్‌ను నిర్వచించలేవు. ఆడుతుంది చిన్న జట్టుతోనే, పెద్ద జట్టుతోనా అనేది పక్కనబెట్టి జట్టు విజయం కోసం మేమంతా సమిష్టి ప్రదర్శన చేశాము. ఇక నా విషయానికొస్తే ప్రతీ సిరీస్‌కు ముందు నేను అనుసరించే ప్రక్రియపైనే ఇదంతా ఆధారపడి ఉంటుందని భావిస్తున్నా. ఎవరితో ఆడుతున్నాను, బౌలర్లు ఎవరు అనే విషయాలు నాకు ప్రత్యేకం. కాబట్టి వ్యక్తిగతంగా ఒక బ్యాటర్‌గా నా దృష్టి ఎప్పుడూ బ్యాటింగ్ పవర్ ప్లేపైనే ఉంటుంది. మైదానంలో దూకుడుగా ఆడాలంటే ముందుగా సరైన ప్రిపరేషన్ అవసరం. అదే నా విజయానికి కారణం. ఆఫ్గన్‌తో టీ20 సిరీస్‌లో బ్యాటింగ్‌కు సంబంధించి పెద్దగా ప్రణాళికలంటూ ఏమీ లేవు. ఆది నుంచి వారిపై ఆధిపత్యం ప్రదర్శిస్తే జట్టుకు భారీ స్కోరు ఇవ్వగలననే అంశాన్ని




మాత్రమే మైండ్‌లో పెట్టుకొని ఆడుతూ వచ్చాను. రికార్డుల గురించి పెద్దగా పట్టించుకోను. జట్టుకు అవసరమైనప్పుడు బాధ్యతాయుతంగా ఆడి పని పూర్తి చేయడంపైనే దృష్టి సారిస్తాను. కెప్టెన్, కోచ్ నుంచి మద్దతు ఉండడం వల్లే ఇదంతా సాధ్యమైంది." అని చెప్పుకొచ్చాడు. ఇక అభిషేక్ శర్మ అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌లు ఆడి 269 స్ట్రైక్‌రేట్‌తో 229 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, అర్ధసెంచరీ ఉన్నాయి.

## స్పోర్ట్స్

### మెస్సీ వందో గోల్..
### సాకర్ మాంత్రికుడి ఖాతాలో 49వ ట్రోఫీ..!



ఇటీవలే అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికిన లియోనల్ మెస్సీ మరోసారి మెరిశాడు. ఇంటర్ మియామి క్లబ్ తరఫున వందో గోల్ కొట్టాడీ వెంటరన్. బుధవారం జరిగిన కాంపెయోన్స్ కప్ ఫైనల్లో మెస్సీ గోల్‌తో క్రుజ్ అజుల్‌పై 2-0తో ఇంటర్ మియామి జయభేరి మోగించింది. తమ జట్టుకు ట్రోఫీ అందించిన ఈ సాకర్ మాంత్రికుడు వ్యక్తిగతంగా 49వ ట్రోఫీని సాధించాడు. మైదానంలోకి దిగాడంటే గోల్స్‌తో రెచ్చిపోయే లియోనల్ మెస్సీ ఈసారి ఫైనల్లో చెలరేగాడు. క్యాంపెయోన్స్ కప్ టైటిల్ పోరులు క్రుజ్ అజుల్‌పై 24వ నిమిషంలో మెస్సీ సూపర్‌గా గోల్ చేశాడు. లూయిస్ సూరెజ్ అందించిన పాస్‌ను అంతే అద్భుతంగా తలతో బంతిని ప్రత్యర్థి గోల్ పోస్ట్‌లోకి పంపాడు. ఇంటర్ మియామి తరఫున మెస్సీకి ఇది వందో గోల్ కావడం విశేషం. పీఎస్‌జీ(పారిస్ సెయింట్ జర్మనీ) నుంచి 2023లో ఈ క్లబ్‌కు మారిన ఈ సాకర్ దిగ్గజం.. 115వ మ్యాచ్‌లో సెంచరీ గోల్ సాధించాడు. మొత్తంగా అతడు వచ్చాక మియామి నాలుగు ట్రోఫీలు గెలుపొందింది. కెరీర్ పరంగా వరల్డ్‌కప్, క్లబ్స్ తరఫున గెలిచిన టైటిళ్లతో కలిపి 49వ ట్రోఫీతో మెస్సీ ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. తండ్రి మరణంతో కొన్ని రోజులు ఆటకు బ్రేకిచ్చి.. మళ్లీ మైదానంలో అడుగుపెట్టిన ఈ వెటరన్ ప్లేయర్ మునపటిలా గోల్స్‌తో అభిమానులను అలరిస్తున్నాడు.

**టాప్ వీళ్లే**

ప్రస్తుతం కెరీర్‌లో అత్యధిక ట్రోఫీలు సాధించిన వారి జాబితాలో లియోనల్ మెస్సీ అగ్రస్థానంలో ఉండగా.. డానీ అల్వెస్ 43 ట్రోఫీలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.


1. లియోనల్ మెస్సీ(అర్జెంటీనా) -- 49 ట్రోఫీలు
2. డానీ అల్వెస్(బ్రెజిల్) -- 43 ట్రోఫీలు
3. మార్కిన్హోస్(బ్రెజిల్) -- 42 ట్రోఫీలు
4. అండ్రెస్ ఇనియెస్టా(స్పెయిన్)- 40 ట్రోఫీలు

# స్పిరిట్: వంగా బ్రదర్ ఆ రేంజ్ లో సవాల్ చేశారంటే..

సినిమా రిలీజ్ కు ముందు హైప్ రావడం కామన్.. కానీ ఓ మూవీ రివ్యూలను ఎదుర్కొంటుందనే విషయంలోనే ఫుల్ కాన్ఫిడెన్స్ చూపించడం మాత్రం హాట్ టాపిక్ గా మారింది. ఇప్పుడు రెబల్ స్టార్ ప్రభాస్ స్పిరిట్ విషయంలో ఇదే జరుగుతోంది. సినిమా ఎలా ఉంటుందో చెప్పడానికి ఇంకా టైమ్ ఉన్నా.. ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా చేసిన ఒక్క కామెంట్ మాత్రం స్పిరిట్ పై డిబేట్ స్టార్ట్ చేసింది.



తాను నిర్మించిన రోమాంచకం సినిమాపై వచ్చిన విమర్శల గురించి రీసెంట్ గా మాట్లాడిన ప్రణయ్ రెడ్డి.. సినిమా వెనుక ఉండే కష్టాన్ని రివ్యూలు రాసేవాళ్లు కూడా అర్థం చేసుకోవాలని అన్నారు. ఒక స్టోరీని దర్శకుడు స్క్రీన్ పైకి తీసుకురావడానికి చాలా కష్టపడతారని చెప్పారు. కానీ కొందరు రివ్యూల్లో చిన్న చిన్న విషయాలను కూడా పట్టుకుని సినిమాను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాదు.. అసలు



సవాల్ ను స్పిరిట్ మూవీ దగ్గరికి తీసుకొచ్చారు. నిజంగా అంత స్టామినా ఉంటే.. స్పిరిట్ ను రివ్యూలతో తగ్గించి చూపించగలరా అంటూ విమర్శకులకు సవాల్ విసిరారు. సినిమా విడుదలైన తర్వాత చూద్దామనే రేంజ్ లో ఆయన మాట్లాడటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కానీ ఇక్కడే అసలు పాయింట్ ఉంది. సాధారణంగా నిర్మాతలు తమ సినిమాపై విమర్శలు వస్తే వాటిని ఖండించే వరకు మాత్రమే వెళ్తారు.

కానీ స్పిరిట్ విషయంలో మాత్రం ప్రణయ్ రెడ్డి చేసిన కామెంట్స్ చాలా స్ట్రాంగ్ గా ఉన్నాయి. రివ్యూలు, విమర్శలు వచ్చినా సినిమాను నిలబెట్టేంత కంటెంట్ తమ దగ్గర ఉందనే నమ్మకం ఆయన మాటల్లో కనిపిస్తోంది. అందుకే ఆ కామెంట్ స్పిరిట్ పై అంచనాలను మరో రేంజ్ కు తీసుకెళ్తోంది. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్, సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకుడు కాంబోలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే దీనిపై భారీ హైప్ ఉంది.

ఇప్పుడు నిర్మాత చేసిన సవాల్ దాన్ని ఇంకాస్త పెంచింది. ముఖ్యంగా సందీప్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు వేరు. ఆయన స్టోరీ, రోల్స్, యాక్షన్ మాత్రమే కాదు తనదైన టేకింగ్ తో మెప్పిస్తారు. అలాంటి దర్శకుడి నుంచి ప్రభాస్ తో వస్తున్న సినిమా కావడంతో స్పిరిట్ ఎలా ఉండబోతోందనే ఇంట్రెస్ట్ ఇప్పటికే ఉంది. ఇప్పుడు దానికి తోడు నిర్మాతే చేతనైతే సినిమా రివ్యూలతో తగ్గించి చూపండనే రేంజ్ లో సవాల్ విసరడంతో.. అసలు సినిమాలో ఏముందనే ప్రశ్న మరింత పెరిగింది. ఇక నిజంగానే స్పిరిట్ టీమ్ తమ కంటెంట్ పై అంత గట్టి నమ్మకంతో ఉందా? అన్నది సినిమా విడుదలైన తర్వాతే తెలుస్తుంది. అయితే ఒక్కటి మాత్రం క్లియర్ అని చెప్పాలి. స్పిరిట్ ఇంకా థియేటర్లలోకి రాకముందే.. దాని చుట్టూ డిబేట్ రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పుడు సినిమా విడుదలకు ముందే నిర్మాత నుంచి సవాల్ రావడంతో.. ఇక స్పిరిట్ పై వచ్చే ఫస్ట్ రివ్యూలు, ఆడియన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటాయన్నది వేచి చూడాలి.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com